

తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో సంతోషం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలి. మీ ఆశలు నెరవేరాలి. సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ 'స్వర్ణాంధ్ర విజన్ 2047' విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



గురువారం 19.03.2026


INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 331 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# ఇక ఉద్యమంగా పీ4



### పేదలకు అండగా నిలిచిన వారికి అవార్డులు

### పీ4 కు ఏడాది పూర్తైన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు

### ఈ అంశంపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4ను కార్యక్రమంలా కాకుండా ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని పేదలకు చేయూత ఇచ్చేలా చేపట్టిన ఈ విశిష్ట కార్యక్రమానికి మార్చి 30 తేదీ నాటికి ఏడాది పూర్తి కావొస్తుండటంతో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని సీఎం సూచించారు. తొలి ఏడాదిలో ఇప్పటి వరకూ 2.5 లక్షల మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపామని, బంగారు కుటుంబాలకు చేయూతను ఇవ్వటంలో ఆదర్శంగా నిలిచిన మార్గదర్శులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో దీనిపై ప్రణాళికా విభాగం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో మార్చి 30 తేదీన పీ4 పై ఆయా జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 30 తేదీన తిరుపతిలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని చేపట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రస్థాయిలో ఆదర్శ మార్గదర్శి, జ్ఞాన మార్గదర్శి, సామాజిక సహకార మార్గదర్శి పేరిట అవార్డులు ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో విశిష్ట మార్గదర్శి పేరిట ఒక అవార్డు, మరో ముగ్గురికి ప్రశంసా పత్రాలు ఇవ్వనున్నారు. నియోజకవర్గ స్థాయిలో ముగ్గురు మార్గదర్శులకు సర్టిఫికెట్లు ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో జరిగే పీ4 తొలి ఏడాది కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రులు, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆర్ధిక అసమానతలు తొలగించేలా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో మిగతా వారికి స్ఫూర్తిని నింపేలా బంగారు కుటుంబాలు, వారికి చేయూత ఇచ్చిన మార్గదర్శుల కు సంబంధించిన ప్రచార చిత్రాలను కూడా సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. వసుదైక కుటుంబం అనే థీమ్ తో గివ్ బ్యాక్ టుది సొసైటీ అనే నినాదంతో విస్తృత ప్రచారం జరగాలన్నారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికీ మెరుగైన జీవన ప్రమాణాలు, భవిష్యత్తును అందించేలా చేపడుతున్న విశిష్ట ఉద్యమంగా పీ4 నిలిచిపోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

---

### మంచి జరగాలంటే

## మంచి పాలకులే ఉండాలి



- దివ్యాంగ శక్తి పథకంతో లబ్దిదారులకు ఆర్థిక వెసులుబాటు
- ఆర్టీసీ బస్సులో దివ్యాంగులతో ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం అనంతరం మంగళగిరి నుంచి పెనుమాక వరకూ సీఎం ప్రయాణం
- సీఎంతో పాటు అదే బస్సులో ప్రయాణించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మంచి జరగాలంటే మంచి వ్యక్తులు, మంచి పార్టీ అధికారంలో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి గురించి దివ్యాంగులు ప్రజలకు తెలియజేయాలని, మరింత చైతన్యం తీసుకురావాలని కోరారు. మిగతా 2లో...

---

## నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు



- వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ పూర్తి
- గత పాలకుల నిర్వాకంతో ప్రాజెక్టు 6-7 ఏళ్ల ఆలస్యం
- ప్రాజెక్టు నిర్వాసితులకు మూడోవిడతగా రూ.226 కోట్ల చెక్కు అందించిన సీఎం చంద్రబాబు
- భూసేకరణ, పునరావాస పరిహారం చెల్లింపుతో నిర్వాసితుల భావోద్వేగం, హర్షాతిరేకాలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** పోలవరం ప్రాజెక్టు కోసం భూమిని, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితుల్ని గుండెల్లో పెట్టుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. వారి త్యాగ ఫలితంగానే ప్రాజెక్టు సాకారం అవుతోందని ఆయన అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో సమావేశమయ్యారు. భూసేకరణ పునరావాస, పరిహార ప్యాకేజీ కింద మూడో విడతలో రూ.226.61 కోట్ల చెక్కును నిర్వాసితులకు అందజేశారు. ఉగాది పండుగను పురస్కరించుకుని మూడో విడతగా నిర్వాసితుల ఖాతాలకు ఈ మొత్తాన్ని జమ చేస్తున్నట్టు సీఎం వివరించారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి అని అది పూర్తి కావటంతో పాటు నదుల అనుసంధానం జరిగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంగా వల్ల డయాఫ్రాం వాల్ దెబ్బతిందని... నిపుణులతో అధ్యయనం చేయించి ఇప్పుడు మళ్లీ రూ. వెయ్యి కోట్లతో కొత్త డయాఫ్రాం వాల్ నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. వారం రోజుల్లో డయాఫ్రాం వాల్ నిర్మాణం పూర్తి అవుతుందని, ప్రాజెక్టులో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయన్నారు. 21 నెలల్లో ప్రాజెక్టు పనులు ముమ్మరం చేశామన్నారు. వచ్చే ఏడాది ఉగాది తర్వాత రెండు నెలల్లోనే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవుతుందని... రాష్ట్ర ప్రజలందరి కల సాకారం అవుతుందని సీఎం అన్నారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోలేదని... వరద నీటిలో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం నాటి సంగతులను గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టును, నిర్వాసితుల్ని దృష్టిలో ఉంచుకునే రంపచోడవరం నియోజకవర్గాన్ని పోలవరం జిల్లాగా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో నిబద్ధతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తోందని అన్నారు.

**21 నెలల్లో రూ.1943 కోట్ల పరిహారం చెల్లింపు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాజెక్టు నిర్వాసితులకు వేగంగా చెల్లింపులు చేశామని సీఎం అన్నారు. మిగతా 2లో...

---



## దివ్యాంగులకు మరో గుడ్ న్యూస్!

- కొత్తగా మరో 5 జబ్బులకు కూడా
- వైకల్యాల సర్టిఫికెట్స్ జారీ
- ఆన్లైన్ ద్వారానే మొత్తం 21 రకాల సర్టిఫికెట్ల ఇష్యూ
- కొత్త సాఫ్ట్ వేర్ ను రూపొందించిన వైద్య, ఆరోగ్య శాఖ
- ఈ నెల 25 నుంచి స్లాట్ బుకింగ్
- 30 నుంచి వైద్య పరీక్షలు
- మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఈ క్రమంలో సదరం కింద ఇకపై వైకల్యాల గుర్తింపు సర్టిఫికేట్లను పూర్తి స్థాయిలో డిజటలైషన్ విధానంలో మాత్రమే ఇవ్వాలని నిర్ణయించింది. మిగతా 2లో...

---

## దివ్యాంగ శక్తి పథకంతో దివ్యాంగులకు ఆత్మగౌరవం



- సాయంతో పాటు ఖర్చులూ తగ్గిస్తున్నాం
- దివ్యాంగులకు ఎల్లప్పుడూ సంక్షేమాన్ని ఇచ్చేది మేమే
- దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంగళగిరి నుంచి పెనుమాక వరకూ వారితో కలిసి ప్రయాణించిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్
- తన నివాసంలో దివ్యాంగులకు సీఎం ఆత్మీయ విందు
- దివ్యాంగుల ముసుగులో లబ్ధిపొందుతున్న వారిని ఏరి వేయాలని సీఎంకు వినతి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** దివ్యాంగుల శక్తిని ప్రపంచానికి చాటేలా ఆత్మ స్థైర్యంతో పని చేసేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దివ్యాంగులు సాధికారత సాధించడానికి.. వారి గౌరవాన్ని మరింత పెంచడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని దివ్యాంగులకు అందుబాటులోకి తెస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో కలిసి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఏపీఎస్ ఆర్టీసీలోని సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. మిగతా 2లో...

## 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన కూటమి సర్కార్

- నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం
- మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్
- దివ్యాంగులతో కలిసి పల్లె వెలుగు బస్సులో ప్రయాణం
- పథకం ద్వారా 12.76 లక్షల మందికి లబ్ధి

2 లో



---

### సాంఘిక సంక్షేమ శాఖ జ్ఞానభూమికి

## ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు



- అధికారులకు అభినందనలు తెలిపిన మంత్రి డీఎస్ బీవీ స్వామి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ జ్ఞానభూమికి ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించింది. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా విద్యార్థులకు రియల్ టైం లో సేవలు అందించినందుకుగానూ ఈ అవార్డు దక్కింది. మిగతా 2లో...

---

## త్వరలో భారత గడ్డపైనే విమానాల తయారీ



- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఇకపై భారత గడ్డపైనే విమానాలు తయారు చేస్తామని, త్వరలోనే కల నిజం కాబోతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుస్పష్టం చేశారు. ఢిల్లీలోని ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాలో 'డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నాలెడ్జ్ సెంటర్'ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో...

---

### టిడ్కో ఇల్లు రాని వారికి

## దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లింపు



- 83,865 మందికి రూ.174 కోట్లు వెనక్కి ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం
- త్వరలో లబ్దిదారులతో 1,00,875 టిడ్కో ఇళ్లకు గృహప్రవేశం
- రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఇళ్లకు క్యూఆర్ కోడ్ డోర్ నెంబర్లు
- తాగునీరు కలుషితం కాకుండా స్మార్ట్ వాటర్ పైప్ లైన్ గ్రిడ్
- 123 యూఎల్బీల్లో మౌలిక వసతులకు 100 రోజుల ప్రణాళిక అమలు

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లకు డబ్బులు చెల్లించి, ఫ్లాట్ కేటాయింపులు జరగని వారికి వాళ్ల దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 83, 865 మంది దరఖాస్తుదారులకు రూ. 174 కోట్లు వెనక్కి ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలో నిర్మాణం పూర్తైన 1,00,875 టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్దిదారులకు అందించి, గృహప్రవేశాలు చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణాభివృద్ధి శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి -2లో...

---

## అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవులు

### అంగన్వాడీ సిబ్బంది భద్రతకు కేంద్రం ప్రాధాన్యం



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర ప్రభుత్వ నేషనల్ ఎఫిషియెంట్ కుకింగ్ ప్రోగ్రామ్ (ఎన్ఎస్ఈసీపీ)లో భాగంగా, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ ఆదా చేసే ఇండక్షన్ స్టవ్లను అందజేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ పథకాన్ని అంగన్వాడీ సిబ్బంది సమర్థంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమం తొలి దశలో ఇప్పటికే 11,400 ఇండక్షన్ స్టవులు పంపిణీ చేయబడినట్లు వెల్లడించారు. ఇక మిగిలిన 44,346 అంగన్వాడీ కేంద్రాలకు కూడా స్టవ్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైనట్లు పేర్కొన్నారు.

ఈ పథకం అమలు ద్వారా ఎల్పీజీ వినియోగం గణనీయంగా తగ్గి, రాష్ట్రానికి సంవత్సరానికి సుమారు రూ. 24 కోట్ల వరకు ఖర్చు ఆదా అవుతుందని ఆయన వివరించారు. అంతేకాకుండా ఓపెన్ ఫ్లేమ్ లేకుండా వంట చేయడం వల్ల అగ్ని ప్రమాదాల ప్రమాదం తగ్గి, అంగన్వాడీ సిబ్బందికి మరింత సురక్షిత వాతావరణం కలుగుతుందని చెప్పారు.

అదేవిధంగా, ఈ చర్యల ద్వారా ఏటా సుమారు 28 వేల టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు శక్తి పొదుపు దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రశంసనీయమని మాధవ్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

# దివ్యాంగులకు మరో గుడ్ న్యూస్!



(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి తగ్గట్లు కొత్త సాఫ్ట్ వేరును రూపొందించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం 13 రకాల జబ్బులకు డిజటలైషన్, మూడు రకాల జబ్బులకు మ్యానువల్ విధానంలో సర్టిఫికేట్లు ఇస్తున్నారు.

ఈ 16 (13+3)కు అదనంగా మరో 5 జబ్బులకు కూడా వైద్య పరీక్షల ద్వారా అర్హత సాధించిన వారికి సదరం సర్టిఫికేట్లు ఇవ్వనున్నామని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు నేడు ఒక ప్రకటన జారీ చేశారు.

March 25 నుంచి స్లాట్ బుకింగ్ మొదలు అవుతుంది. ఈ నెల 30 నుంచి ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు ప్రారంభమవుతాయి.

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని బుధవారం నుంచి కూటమి ప్రభుత్వం కల్పించింది. దీనికి కొనసాగిశీపుగా సదరం సర్టిఫికెట్లు జారీలోనూ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంది.

**కొత్తగా ప్రకటించిన జబ్బులు ఇవే! :** ఈ 16 (13o3) కాకుండా రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ (ౠాఔణ) యాక్ట్ ప్రకారం చేర్చిన 5 కొత్త రకాలు (అమ్ల దాడి బాధితులు, స్పీచ్ & లాంగ్వేజ్ డిసేబిలిటీ, స్పెసిఫిక్ లెర్నింగ్ డిసేబిలిటీ, ఆటిజం స్పెక్ట్రమ్ మల్టిపుల్ డిసేబిలిటీస్) జబ్బులను చేర్చారు.

**వైకల్య శాతం ఎంతున్నా సర్టిఫికెట్ జారీ! :** ఇప్పటివరకు 40 శాతం ప్రామాణికంగా వైకల్యాల సర్టిఫికెట్లను జారీ చేస్తున్నారు. ఇకపై వైకల్య శాతం ఎంత ఉన్నా కూడా సర్టిఫికెట్లు ఇస్తారు. దీనికి అనుగుణంగా కొత్త సాఫ్ట్వేర్ రూపొందించారు.

**2010 నుంచి ఉపయోగిస్తున్న సాఫ్ట్ వేరుకు స్వస్తి :** ప్రస్తుతం 2005 నుంచి వినియోగంలో ఉన్న సాఫ్ట్వేర్ కారణంగా తరచూ సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. ఈ సాఫ్ట్వేర్ స్థానంలో కొత్త సాఫ్ట్వేరు ప్రభుత్వం తయారుచేయించింది. దీనికి అనుగుణంగానే ఈ నెల 25 నుంచి గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా 'స్లాటు బుకింగ్' జరుగుతుంది. మర్చి 30 నుంచి వైద్య శిబిరాల ద్వారా వైకల్యాల గుర్తింపు నిర్ధారణ పరీక్షలు ఎంపీ చేసిన ఆసుపత్రుల్లో జరుగుతాయి.

**ఇకపై మ్యానువల్ లో సర్టిఫికెట్స్ జారీ జరగదు :** SADAREM వ్యవస్థ రాష్ట్రంలో 2010 నుంచి అమలులో ఉంది. ప్రస్తుతం 13 వికలాంగత్వ రకాలకు (లోకోమోటర్/ఆర్థోపెడిక్, విజువల్, జుచీ, మెంటల్ రెటార్డేషన్, మెంటల్ ఇల్‌నెస్) సర్టిఫికేట్లు ఆన్లైన్లో అందిస్తున్నారు.

ఇవి కాకుండా మరో మూడు (హేమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ ) జబ్బులకు మ్యానువల్ గా సర్టిఫికేట్స్ ఇస్తున్నారు. తాజా నిర్ణయం ప్రకారం ఈ మూడు జబ్బులు కూడా ఆన్లైన్ ద్వారానే సర్టిఫికెట్లు ఇస్తారు. అలాగే కొత్తగా గుర్తించిన ఐదు జబ్బులు కూడా ఇదే విధానాన్ని వర్తింపచేస్తారు. దీనివల్ల ఇకపై అన్ని రకాల వైకల్యాల సర్టిఫికెట్ల జారీ ఆన్లైన్ ద్వారానే జరుగుతుంది.

**పారదర్శకత కు ప్రాధాన్యం :** కొన్ని రాష్ట్రాల్లో సర్టిఫికేట్ డిజిటల్ రూపంలో ఉన్నప్పటికీ, వికలాంగత్వ పర్సెంటేజ్ మాన్యువల్‌గా టైప్ చేసి, తర్వాత ప్రింట్ చేసి అందిస్తున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్‌ను బేస్ చేసుకుని తయారుచేసిన సాఫ్ట్‌వేర్ ద్వారా పర్సెంటేజ్ నుంచి సర్టిఫికేట్ వరకు అంతా డిజిటల్‌గా, పారదర్శకంగా ఉంటుంది. ఇది దివ్యాంగుల ప్రయోజనాలకు దోహదం చేస్తుంది. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. SADAREM వ్యవస్థ ద్వారా 40%, అంతకంటే ఎక్కువ వికలాంగత్వం ఉన్నవారికి నిబంధనలు అనుసరించి నెలవారీ పెన్షన్ వంటి ప్రయోజనాలు అందుతాయి." అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# సాంఘిక సంక్షేమ శాఖ జ్ఞానభూమికిప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 28 న (28 మార్చి 2026) ఢిల్లీలో జరిగే అవార్డుల ప్రధాన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ×ూూ బి. లావణ్య వేణి ఈ అవార్డును స్వీకరించనున్నారు. జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ఫ్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పులతో పాటు అంబేద్కర్ ఓవర్సీస్, విద్యోన్నతి, బెస్ట్ అవైల బుల్ స్కూల్స్, సివిల్స్ కోచింగ్ తో పాటు హాస్టళ్ల అడ్మిషన్లు మొదలగు సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరచి స్కోచ్ అవార్డు సాధించిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అభినందించారు.

# విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోండి...



- **బీసీ సంక్షేమ శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, పరీక్ష ఒత్తిడిలో ఉండే వారికి వెన్నుదన్నుగా ఉంటూ భరోసా ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను, హాస్టళ్ల సిబ్బందిని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. పరీక్ష సరిగ్గా రాయలేకపోయానన్న ఆవేదనతో టెన్త్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమన్నారు. ఆ సమయంలో ఆ విద్యార్థికి వెన్నుతట్టే వారు ఉంటే, ఇంతటి ఘోరం జరిగేది కాదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు పరీక్ష సరిగ్గా రాయలేకపోయాననే ఆవేదనతో గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ కు చెందిన టెన్త్ విద్యార్థి రాకేశ్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడంపై మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంపై విచారం వ్యక్తంచేశారు. తక్షణమే ఘటనకు సంబంధించి నివేదిక ఇవ్వాలని గుంటూరు డీబీసీడబ్ల్యూవోను ఆదేశించారు. విద్యార్థి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తంచేశారు. హాస్టల్ లో మిగిలిన విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా చూడాలని డీబీసీడబ్ల్యూవోను, వార్డెన్ ను ఆదేశించారు. ప్రతి విద్యార్థి కదలికలపైనా దృష్టి పెట్టాలని, పరీక్షలకు మానసికంగా సన్నద్ధమయ్యేలా కౌన్సెలింగ్ ఇవ్వాలని స్పష్టంచేశారు. అనారోగ్య లక్షణాలున్న విద్యార్థులను గుర్తించి తక్షణమే వైద్య సేవలందించాలని, మానసిక ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడించాలన్నారు. మార్కులు, ఫలితాలతో పాటు నైతిక విలువలతో కూడిన జీవనమే ప్రధానమని టెన్త్ విద్యార్థులకు మంత్రి సవిత తెలిపారు.. పరీక్షల సందర్భంగా ఎటువంటి ఒత్తిడి గురి కావొద్దని, ఏవైనా సందేహాలుంటే ఉపాధ్యాయులు, వార్డెన్లను అడిగి నివృతి చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేలా కష్టపడాలని, క్షణికావేశంతో ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని మంత్రి సవిత సూచించారు. హాస్టళ్లు, ఎంపేజీ స్కూళ్ల విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని ఆ ప్రకటనలో బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు.

# టిడ్కో ఇల్లు రాని వారికి దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 123 యూఎల్బీల్లో ప్రతీ ఇంటికి క్యూఆర్ కోడ్‌తో డిజిటల్ డోర్ నెంబర్లు త్వరితగతిన కేటాయించాలని సీఎం చెప్పారు. ఆస్తి పన్ను నుంచి మొదలుకుని అన్ని వివరాలు క్యూఆర్ కోడ్‌తో లింక్ చేయాలన్నారు. భారత్ బిల్, మన మిత్రతో అనుసంధానించాలని చెప్పారు. అలాగే ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా వాటర్ క్వాలిటీ మోనిటరింగ్ ఎప్పటికప్పుడు జరగాలని, దీనికి స్మార్ట్ వాటర్ పైపులైన్ గ్రిడ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థల్లో మౌలిక వసతులు, ఇతర మరమ్మతులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలన్నారు. పండ్లు, పాలు, కూరగాయలు అమ్మేవాళ్ల వివరాలు రిజిస్టర్ చేయాలని సూచించారు.



**17 లక్షలు దాటిన పురమిత్ర రిజిస్ట్రేషన్లు :** మరోవైపు పురమిత్ర యాప్‌ను రాష్ట్రంలో 17 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీని ద్వారా అన్ని మున్సిపల్ సేవలు పొందగలుగుతున్నారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ యాప్ ద్వారా 92 వేల గ్రీవెన్స్‌లు రాగా, వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. పురమిత్ర యాప్ ద్వారా అందుతున్న ఫిర్యాదులను బట్టి, ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాన్ని హాట్ స్పాట్‌గా గుర్తించి స్థానిక అధికారులు అక్కడ పర్యటించి సమస్యలు పరిష్కరించేలా చూడాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. ప్రజాభిప్రాయం తెలుసుకోవడంతో పాటు, అధికారులు తమ పనితీరు మెరుగుపరుచుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. సీసీ కెమెరా విజువల్స్, డ్రోన్ షాట్స్, శాటిలైట్ మ్యాప్స్ వంటి విషయాల్లో డేటా ఇంటిగ్రేషన్ జరగలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో మున్సిపల్ బాండ్స్ జారీతో పాటు, అర్బన్ అథారిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాలు, నగరాల్లో 484 కి.మీ మేర రహదారులు అభివృద్ధి చేయాల్సి ఉండగా... వాటిలో ముందుగా రాజమండ్రి, విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, తిరుపతిలో చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో 123 యూఎల్బీలు ఉంటే... 100 చోట్ల మాత్రమే గతంలో ఎన్నికలు జరిగాయని... ఇందులో 13 కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు ఉన్నాయని... మరో 4 కార్పొరేషన్లు, 19 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగలేదని తెలిపారు. ఈ మార్చి 17 నాటికి 86 యూఎల్బీల్లో పాలక సంస్థల కాలపరిమితి ముగిసిందని వివరించారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా... రాజమండ్రి, కొవ్వూరు, నిడదవోలును కలుపుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు చేపట్టాలన్నారు. స్వర్ణముఖి, కపిల తీర్థం జల వనరులతో తిరుపతిలో సమర్ధ నీటి నిర్వహణ జరగాలని సీఎం అన్నారు. విజయవాడ–అమరావతి కెనాల్ సిటీలుగా, విశాఖ బీచ్ సిటీగా తీర్చిదిద్దాలని చెప్పారు.

**112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగింపు :** మున్సిపల్ షాపు అద్దెలు... ప్రస్తుతం 3 ఏళ్లకు ఒకేసారి 33 శాతం పెంచడానికి బదులుగా ప్రతీ ఏటా తక్కువ శాతం మాత్రమే పెరిగేలా కొత్త విధానం తీసుకురావాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం రూ. 15,893 కోట్ల విలువైన మొత్తం 622 మౌలిక వసతుల ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2024 నుంచి ఇప్పటివరకు పట్టణాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తకు గాను... 112 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని జూన్ కల్లా పూర్తి స్థాయిలో తొలగింపు జరుగుతుందన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో విలీనమైన గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు వంటి సదుపాయాలు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. కేంద్రం ఇచ్చే స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అధికారుల పని తీరుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు.

**అన్న క్యాంటీన్లకు ఏడాదికి రూ.167 కోట్ల వ్యయం :** రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మరో 70 అన్న క్యాంటీన్లను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. అన్న క్యాంటీన్లను సూపర్ సక్సెస్ చేసేందుకు... రాజస్థాన్‌లోని అన్నపూర్ణ రసోయి, తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు అధ్యయనం చేయాలని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 204 అన్న క్యాంటీన్లకు ఏడాదికి రూ. 167 కోట్లు వ్యయం అవుతోందని అధికారులు తెలిపారు. అయితే అన్న క్యాంటీన్లను కార్పొరేట్ సంస్థలు, దాతల సాయంతో నడిపించేలా పటిష్టం చేయాలని సీఎం సూచించారు.

**అమరావతిలో వాయు కాలుష్యం నియంత్రణకు చర్యలు :** మరోవైపు అమరావతి పవర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. 72 కి.మీ మేర పవర్ డక్ట్ ద్వారా అమరావతికి విద్యుత్ సరఫరా చేసే పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అమరావతిలో గాలి నాణ్యత పెరిగేలా చూడాలన్నారు. పెద్దఎత్తున నిర్మాణం పనులు జరుగుతున్నందున స్ప్రింక్లర్ల వినియోగం ద్వారా దుమ్ము, ధూళిని కట్టడి చేయాలన్నారు. రాజధానిలో టిప్పర్లు ఓవర్ లోడ్‌తో వెళ్లకుండా, తప్పనిసరిగా కవర్లు కప్పేలా రవాణా జరగాలన్నారు. రాజధానిలోని అన్ని రోడ్లలో టిప్పర్లు తిరగకుండా... కొన్ని నిర్దేశించిన మార్గాల్లోనే వాటిని అనుమతించాలన్నారు. అమరావతిలో నిర్మించ తలపెట్టిన కన్వెన్షన్ సెంటర్ గురించి సీఎం చర్చించారు. అమరావతిలో ఎమ్మెల్యే క్వార్టర్లు సిద్ధమయ్యాయని అధికారులు తెలపగా, నెలాఖరులో వాటిని పరిశీలిస్తానని సీఎం చెప్పారు. విద్యా సంస్థలు, షాపింగ్ మాల్స్, రైతు బజార్లు, హోటళ్లు వంటివి రాజధానికి ఏకకాలంలో రావాలన్నారు. రాజధాని అమరావతి రహదారులను విజయవాడ, మంగళగిరి, తాడేపల్లితో త్వరితగతిన కనెక్ట్ చేయాలన్నారు. సమీక్షలో చివరిగా టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టరేట్ రూపొందించిన ప్రజాహిత ప్రణాళిక పుస్తకాన్ని ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమీక్షలో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, సీడీఎంఏ డైరెక్టర్ సంపత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలమే పోలవరం ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

2025 జనవరిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మొదటి విడతగా నిర్వాసితులకు రూ. 800 కోట్లు ఇచ్చామన్నారు. గత ఏడాది దీపావళికి రెండో విడతగా రూ. 916 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇప్పుడు మూడో విడతగా ఉగాదిని పురస్కరించుకుని నిర్వాసితులకు రూ. 226.6 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వివరిచారు. మొత్తంగా 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు రూ. 1943 కోట్లను చెల్లించామని తెలిపారు. రెండు దశల్లో జరిగే ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తొలిదశలో 38,068 మంది నిర్వాసితులను తరలించేందుకు చర్యలు చేపట్టామన్నారు. 75 నిర్వాసిత కాలనీల్లో ఇప్పటికే 26 పూర్తి అయ్యాయని... ఇంకా 49 కాలనీలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. 2022లో గుర్తించిన 17,114 మంది నిర్వాసితులకు కాలనీలను నిర్మించి తరలించేలా చర్యలు చేపడుతున్నామని... 2027 ఏప్రిల్ కల్లా కాలనీలు పూర్తి చేసి పునరావాసం కల్పించేలా సంకల్పించామని వివరించారు. ఇంకా రూ. 3,500 కోట్ల మేర ఖర్చు చేయాల్సి ఉందన్నారు. ప్రతీ నిర్వాసితుడికి రూ. 3.5 లక్షల మేర ఇంటి నిర్మాణం కోసం ఇస్తున్నామని... ఇంటి జాగా కోసం ఇచ్చే మొత్తాన్ని రూ. 2 లక్షలకు పెంచామని తెలిపారు. గత పాలనలో జరిగిన తప్పుల్ని సరిదిద్ది నిర్వాసితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పునరావాస, పరిహారాన్ని పారదర్శకంగా నిర్వాసితులకు చెల్లిస్తున్నామని చెప్పారు. మూడో మారు గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందని... పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం ఇస్తామన్నారు.

**గత పాలకుల నిర్వాకంతోనే ప్రాజెక్టు 6-7 ఏళ్లు ఆలస్యం :** గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రాజెక్టు 6-7 ఏళ్ల పాటు ఆలస్యం అయ్యిందని ముఖ్యమంత్రి నిర్వాసితులకు వివరించారు. కాంట్రాక్టర్లను, ఇంజనీర్లను మార్చకుండా ఉంటే ప్రాజెక్టు పూర్తి అయిపోయేదని... నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం జరిగి ఉండేదన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే కంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ. 5 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంతా ప్రజల హృదయాల్లో నిలిచి పోతారని సీఎం వ్యాఖ్యానించారు. నిర్వాసితులు అంతా సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని సీఎం ఆక్షేపించారు. పోలవరం నిర్వాసితుల పట్ల తమ ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందన్నారు. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్మెంట్లోనూ శిక్షణ ఇస్తామని సీఎం వివరించారు. నిర్వాసితుల నుంచి వచ్చే అభినందనల్ని ప్రజాప్రతినిధులుగా తమకు, అధికారులకు గౌరవంగా భావిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

**పరిహారం చెల్లింపులతో నిర్వాసితుల్లో వెల్లువెత్తిన భావోద్వేగం :** గడచిన 21 నెలలుగా కూటమి ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద డబ్బులు జమ చేస్తోందని నిర్వాసితులు ముఖ్యమంత్రికి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులు హర్షాతిరేకాల మధ్య తమ అభిప్రాయాలను సీఎం ముందు వెలిబుచ్చారు. గత పాలనలో తమకు న్యాయం జరగలేదని... కూటమి అధికారంలోకి వచ్చాకే పునరావాస, పరిహార ప్యాకేజీ నిధులు తమ ఖాతాల్లోకి వచ్చాయని.. వీటితో తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకుంటున్నామని వివరించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కలకాలం పాలన సాగించాలని నిర్వాసిత మహిళలు భావోద్వేగంతో వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ జి. సాయి ప్రసాద్, ఆర్ అండ్ ఆర్ అధికారులు హాజరయ్యారు.

# 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన కూటమి సర్కార్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం బుధవారం ప్రారంభించింది. గుంటూరు జిల్లా మంగళగిరి బస్టాండ్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి వరకు 100 శాతం అంధత్వం ఉన్నవారికి, చెవిటి, మూగతోపాటు మరుగుజ్జులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండగా, నేటి నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం వర్తించనుంది. ఉగాది పండుగ సందర్భంగా దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఈ కానుకతో సుమారు 12.76 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారు.

**పల్లె వెలుగులో దివ్యాంగులతో ప్రయాణం :** "దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ దివ్యాంగులతో కలిసి పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. మంగళగిరి బస్టాండ్ నుంచి పెనుమాక వరకు సుమారు 11 కిలోమీటర్ల మేర ప్రయాణించారు. మంగళగిరి అంబేద్కర్ సెంటర్ లో మొదలైన ప్రయాణం... డాన్ బాస్కో స్కూల్, డోలాస్ నగర్, ప్రకాశ్ నగర్, నులకపేట, ఉండవల్లి సెంటర్ మీదుగా పెనుమాక వరకు సాగింది. ఈ సందర్భంగా దివ్యాంగుల బాగోగులు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం తరుఫున అందుతున్న సంక్షేమ పథకాలపై నేతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**పూల వర్షమై కురిసిన అభిమానం :** మంగళగిరిలో దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, నాయకులు, లబ్ధిదారులు తరలి వచ్చారు. మంగళగిరి నుంచి పెనుమాక వరకు దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు సాగారు.

# మంచి జరగాలంటే మంచి పాలకులే ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

దివ్యాంగ శక్తి పథకాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో కలిసి మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి పల్లె వెలుగు బస్సులో మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకూ ప్రయాణించారు. ఈ సందర్భంగా వారి యోగ క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు ఉచిత టికెట్‌ను సీఎం అందించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు సంభాషించారు. వారి కష్ట సుఖాలు... కుటుంబ నేపథ్యం వంటివి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ....రూ. 500 ఉండే పింఛనును 2014లో తాను అధికారంలోకి వచ్చాక రూ. 1500 చేశానని, ఆ తర్వాత రూ. 3000లకు పెంచానని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో గెలిచిన అనంతరం ఒకేసారి రూ. 6000కు పెంచామన్నారు. గతంలో దివ్యాంగులకు చేయూత కార్యక్రమం ద్వారా పరికరాలు అందించామని, మీలో మనోధైర్యం రావాలనే కార్యక్రమాలు చేపట్టామని వారితో అన్నారు.

**దివ్యాంగ శక్తి పథకంతో ఆర్థికంగా ఉపయోగం :** దివ్యాంగులకు చేయూతనిస్తే సమాజంలో అందరితో సమానంగా ముందుకు వెళతారని సీఎం అన్నారు. 'సంక్షేమ పథకాలు అర్హులందరికీ ఇస్తున్నాం. అందులో దివ్యాంగులకూ కొంత ఎక్కువగా ఇస్తున్నామంటే... మీలో ఆత్మ విశ్వాసం కలిగించడం కోసమే. దివ్యాంగుల పెన్షన్ను 12 ఏళ్లలో 12 రెట్లు పెంచాను. దివ్యాంగ శక్తి పథకం మీకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుంది. మీలో మనోధైర్యం రావాలి.' అని సీఎం అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ... ఛార్జీల రూపంలో తమకు ఖర్చు అయ్యే రూ. 1500 వరకూ తమకు మిగులుబాటు అవుతుందని అన్నారు.

**దివ్యాంగుల భావోద్వేగం :** తమకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్న మేలుపై సీఎంతో పలువురు దివ్యాంగులు పంచుకున్నారు. మంగళగిరికి చెందిన ఓ దివ్యాంగుడు మాట్లాడుతూ.... తనకు కీళ్లవాతం రావడంతో వెన్నుపూస దెబ్బతిందని... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 3 లక్షలు అందించడంతో ఆపరేషన్ విజయవంతంగా చేయించుకున్నానని తెలిపారు. మరో దివ్యాంగుడు మాట్లాడుతూ... తమ దంపతులిద్దరికీ దివ్యాంగుల పింఛను వస్తోందని, గతంలో వేరే ఊరు వెళ్లాలంటే బస్ ఛార్జీలకు రూ. 1500 వరకూ ఖర్చయ్యేదని, ఇప్పుడు అవి మిగులుతున్నాయని తెలిపారు. స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చారని, క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తున్నారని మరో దివ్యాంగుడు వివరించారు. మాకోసం మీరు చేస్తున్న సాయానికి మాటలు రావడం లేదు అంటూ భావోద్వేగానికి గురయ్యారు. మరో 20 ఏళ్లు కూటమి ప్రభుత్వం ఉండాలని దివ్యాంగులు ఆకాంక్షించారు.

# త్వరలో భారత గడ్డపైనే విమానాల తయారీ



(మొదటి పేజీ తరువాయి)

భారత్ త్వరలోనే సొంతంగా విమానాలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశీయంగా విమానాల తయారీ అనేది చిరకాల వాంఛ అని, 'భారతీయ వాయుయాన్ అధినియం' ద్వారా ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు. భారత్ కేవలం విమానాల నిర్వహణకే పరిమితం కాకుండా, డిజైన్, తయారీలో అంతర్జాతీయ కేంద్రంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

# దివ్యాంగ శక్తి పథకంతో దివ్యాంగులకు ఆత్మగౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మొత్తంగా 21 కేటగిరీల బస్సుల్లో 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ పథకాన్ని అమల్లోకి తెచ్చారు. దివ్యాంగుల వెంట వచ్చే సహాయకులతో కలిపి మొత్తంగా 12.76 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించేలా ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి వచ్చింది. ఈ పథకం కోసం ఏటా రూ. 207 కోట్ల రూపాయల ప్రజా ప్రభుత్వం ఖర్చు పెట్టనుంది. దివ్యాంగుల శక్తి పథకానికి సంబంధించిన ఈ నిధులను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. పథకం ప్రారంభించిన సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధానిలోని పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బస్సులో ప్రయాణించారు. సుమారు 11 కిలో మీటర్ల మేర దివ్యాంగులతో ప్రయాణించిన నేతలు.. వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను.. కార్యక్రమాలను వివరించారు. ఈ పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు, లబ్దిదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు. దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసిన అనంతరం తన నివాసంలో దివ్యాంగ శక్తి పథకంలోని పలువురు లబ్దిదారులకు సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. విందుకు వచ్చిన వారిని ముఖ్యమంత్రి అప్యాయంగా పలకరించారు. వారితో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ భోజనం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించటంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు దివ్యాంగులు ధన్యవాదాలు తెలిపారు. తమ వెంట వచ్చే సహాయకులకు ప్రయాణంలో 50 శాతం రాయితీ కల్పించటంపై హర్షం వ్యక్తం చేశారు.

**దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసం నింపుతాం :** ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత వేడుకగా జరుపుకోండి. అందరికీ ఉగాది శుభాకాంక్షలు. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. దివ్యాంగ శక్తి పథకం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోంది. నేను, పవన్ కళ్యాణ్, లోకేష్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో కలిసి ప్రయాణించటం సంతృప్తిని ఇచ్చింది. దివ్యాంగులంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశాం. దివ్యాంగులకు పింఛను కింద రూ. 6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. రూ. 500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ. 6 వేలకు పెంచి ఇస్తున్నాం. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ. 10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ. 15 వేలు ఇస్తున్నాం. ఏటా పింఛన్ల కోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా దివ్యాంగులు ఇక ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. పనులకు, అవసరాలకు ఖర్చు లేకుండా ప్రయాణం చేయవచ్చు. నెలకు రూ. 2 వేల దాకా ఆదా అయ్యే అవకాశం ఉంది. మొదటి నుంచి మేమే దివ్యాంగుల సంక్షేమానికి పని చేస్తున్నాం. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని ఆలోచనలు చేస్తాం. ఎంత ఖర్చు చేస్తున్నామో చూడడం లేదు... దివ్యాంగులకు గౌరవాన్ని ఏ మేరకు పెంచుతున్నామనే అంశం పైనే దృష్టి సారించాం. కూటమి అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమే. దివ్యాంగులకు అండగా నిలబడాలనే ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది. మహిళల కోసం తెచ్చిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దివ్యాంగ శక్తితో లక్షల మందికి మేలు జరుగుతుంది. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మంద కృష్ణమాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను అభినందిస్తున్నాను." అని సీఎం అన్నారు.

**పేదల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వమిది :** "దివ్యాంగులకు ఇంకా మేలు చేకూరుస్తాం... దానికి కొంచం సమయం పడుతుంది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత దివ్యాంగుల సంక్షేమం కోసం కార్పొరేషన్‌ను ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. రూ. 500గా ఉన్న పింఛను 2014లో టీడీపీ వచ్చాక రూ. 1500 చేశాం. 2018–19 మధ్య రూ. 3000కు పెంచాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ పెన్షన్ను రూ. 6000 చేశాం. దివ్యాంగులను ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు అందించారు. 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేశాం. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలి.. పేదలను ఆదుకోవాలని ఆ ఎన్నికల్లో కలిశాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి అభ్యర్థులు గెలిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రాకుండా ఉంటే దివ్యాంగుల పింఛన్లు పెరిగేవి కాదు. దివ్యాంగ శక్తి పథకం వచ్చేది కాదు. స్కూటర్లు ఇచ్చినా ట్రై సైకిళ్లు అందించినా దివ్యాంగులను మిగతా వారికంటే ఎక్కువ ఆదరించాలి. దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు అందించాం. వారికి మరింత మంచి చేస్తాం... మంచి చేసిన వారిని గుర్తుంచుకోవాలి. జరిగిన మంచిని 10 పది మందికి చెప్పాలి. సుస్థిర ప్రభుత్వం ఉంటే అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతుంది. ప్రతినెలా పేదల సేవలో కార్యక్రమం ద్వారా తెల్లవారు ఝామునే పింఛను ఇస్తున్నాం. అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమే. పట్టుదలకు దివ్యాంగులు మారుపేరు. కఠోర శ్రమతో సాధించే వరకు నిద్రపోరు.

# ఉగాది శుభాకాంక్షలు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): శ్రీ పరాభవ నామ సంవత్సరాది ఉగాది సందర్భంగా రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, విజయాలు సిద్ధించాలని, సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతి సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు.

## ఉగాది వేళ కళారత్న పురస్కారం అందుకోనున్న శిల్పి కాటూరి రవిచంద్ర



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న ఉగాది పురస్కారానికి పట్టణానికి చెందిన అంతర్జాతీయ శిల్పి కాటూరి రవిచంద్ర ఎంపికయ్యారు.వంశపారంపర్య శిల్పకళలో స్థిరపడిన కాటూరి కుటుంబానికి చెందిన ఐదవ తరం శిల్పి రవిచంద్ర . చిన్ననాటి నుంచే శిల్పకళలో నైపుణ్యం సాధించిన ఆయన, జేఎన్టీయూ నుండి బీ.ఎఫ్.ఏ, కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎఫ్.ఏ పూర్తి చేశారు.ఆ రెండు విశ్వవిద్యాలయాల్లో గోల్డ్ మెడల్స్ సాధించడమే కాకుండా, కలకత్తా విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఒకే ఒక్క విద్యార్థికి అందజేసే గవర్నర్స్ అవార్డును కూడా అందుకున్నారు.తండ్రి కాటూరి వెంకటేశ్వర రావు స్థాపించిన "సూర్య శిల్పశాల"ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో రవిచంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఉగాది పర్వదినాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందించే ఉగాది పురస్కారాన్ని రవిచంద్ర స్వీకరించనున్నారు.విభిన్నరంగాల ప్రతిభావంతులకు ఉగాది సందర్భంగా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక కళారత్న (హంస) పురస్కారాలు ఉగాది (తెలుగు తల్లి పురస్కారాల) కోసం రూపొందించిన ప్రతిమలను శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు , కాటూరి రవిచంద్ర లు తయారు చేయడం గమనార్హం.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- డయేరియా వంటి ఘటనలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- డ్రైనేజీల్లోని పాత పైపులను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి: మంత్రి అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం (జర్నలిస్ట్ ఫైల్) : శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల ప్రబలిన డయేరియా వంటి ఘటనలు జిల్లాలో మరెక్కడా పునరావృతం కాకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో డయేరియా నివారణ, వేసవి కార్యాచరణ, ఉపాధి హామీ పథకంపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ప్రజారోగ్యం విషయంలో ఎక్కడా అలసత్వం వహించకూడదని, డ్రైనేజీ కాలువల గుండా వెళ్తున్న పాత మంచినీటి పైపులను ఇప్పటికే తొలగించే ప్రక్రియ ప్రారంభమైందని, మిగిలిన వాటిని కూడా తక్షణమే మార్చి కొత్తవి వేయాలని అధికారులను ఆదేశించారు. సీఐడీ సీజ్ చేసిన వంశధార షట్టర్లు విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నామని, గొట్టా బ్యారేజీ వద్ద ఎప్రాన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎత్తిపోతల పథకాలు మరమ్మత్తు చేపట్టి రైతులకు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వంశధార పనులు అతిత్వరలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం ఉన్న నీటిని విడిచి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి సారించి సాగును లాభసాటిగా మార్చాలని అన్నారు. వ్యవసాయ విద్యుత్ రంగాన్ని ప్రోత్సహించాలని, ఉద్యోగులు ప్రజా సేవను గొప్ప అవకాశంగా భావించి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచేలా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. పారిశుధ్య పనుల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, గ్రావెల్ కొరతను నివారించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శాసనసభ్యులు గొండు శంకర్, కూన రవికుమార్, ఎన్. ఈశ్వరరావు, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అధికారులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి లోకేష్

- షేక్ అమీర్ ఇంటిని సందర్శించిన మంత్రి
- కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరణ
- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్
- కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని హామీ





మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): పవిత్ర రంజాన్ మాసం వేళ జోరువానలోనూ పేద ముస్లీం మైనార్టీ సోదరుడి నివాసానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాకతో ఆ ఇంట ఆనందాలు వెల్లివిరిశాయి. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తాడేపల్లి పట్టణంలోని పోలకంపాడులో పేద ముస్లీం మైనార్టీ సోదరుడు షేక్ అమీర్ ఇంటిని మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. అమీర్ కుటుంబసభ్యులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. షేక్ అమీర్ విజయవాడలోని ఓ ప్రైవేటు కంపెనీలో లోన్ రికవరీ ఏజెంట్ గా పనిచేస్తున్నాడు. ముందుగా అమీర్ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ ను కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లీం సంప్రదాయం ప్రకారం టోపీ ధరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం సోదరులకు మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి ఇఫ్తార్ విందు స్వీకరించారు.

**మంగళగిరిలో త్వరలో మరో 2వేల ఇళ్ల పట్టాల పంపిణీ**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. దేవుడు ఒక్కక్కరికి ఒక్కో అవకాశం ఇస్తాడు. ప్రజలకు మేలు చేసేందుకు నారా చంద్రబాబునాయుడు గారికి నాలుగో సారి సీఎం అయ్యే అవకాశం ఇచ్చాడు. రంజాన్ సందర్భంగా బాధ్యతగా ప్రతి ఏడాది ముస్లీం సోదరుడి నివాసాన్ని సందర్శిస్తున్నాను. మంగళగిరి నియోజకవర్గం లో గత ఎన్నికల్లో 53వేల మెజార్టీ అడిగితే ప్రజలు 91వేల మెజార్టీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. మొదటి విడతలో 3వేల ఇళ్ల పట్టాలు అందించాం. త్వరలో మరో 2వేల ఇళ్ల పట్టాలు అందిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తాం.

**కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని హామీ**

ఇఫ్తార్ విందు సందర్భంగా అమీర్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను మంత్రి నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. అమీర్ తల్లిదండ్రులు షేక్ అన్వర్, షెర్మ, ఇతర కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. లారీ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నానని, తనకు ఇద్దరు కుమారులు హమీఫ్, అమీర్, ఒక కుమార్తె షమీమ్ సంతానం అని అన్వర్ తెలిపారు. కుమార్తెకు వివాహం జరిపించానని, కుమారులిద్దరూ చిన్న ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం నివాసముంటున్న ఇరుకు ఇంటితో ఇబ్బందులు పడుతున్నామని, వం-ర్షం వస్తే కారుతోందని, పాత రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి లోకేష్ ను కోరారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని, ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పవిత్ర రంజాన్ వేళ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తమ ఇంటిని సందర్శించడం పట్ల అమీర్, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ అమీర్ కుటుంబానికి రంజాన్ బహుమతిని అందజేశారు.

## ఉచిత ప్రయాణమే కాదు.. ఆత్మ గౌరవ అస్త్రం

- దివ్యాంగ శక్తి ఒక దివ్యాంగులకు వరం
- దేశంలోనే ప్రప్రథమం కావడం విశేషం
- పింఛన్ రెట్టింపు చేసిన ఘనత కూటమిదే..
- దివ్యాంగులకు అండగా నిలిచిన సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు
- గుంటూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- హాజరైన పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, కూటమి నాయకులు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):దేశంలో ఎక్కడాలేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభించిన దివ్యాంగ శక్తి పథకం కేవలం బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాదని, అది వారి ఆత్మాభిమానాన్ని కాపాడే అస్త్రమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని బస్టాండ్ లో పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్సుల్లో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రయాణించారు. దివ్యాంగులతో మాట్లాడి నూతన పథకం ప్రవేశపెట్టిన సందర్భంగా వారితో ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 12.5 లక్షల మంది దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేలా దివ్యాంగ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగుల గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగుల పింఛన్ రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచినట్లు తెలిపారు. ఇదే కాకుండా దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి కోసం స్వయం ఉపాధి రుణాలు అందించినట్లు చెప్పారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ద్వారా దివ్యాంగుల ఆత్మాభిమానాన్ని కాపాడామని చెప్పారు. బస్సుల్లో దివ్యాంగులకు ఒక సీటు రిజర్వేషన్ ను పక్కాగా అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని చెప్పడానికి సంతోషిస్తున్నామని అన్నారు. దివ్యాంగ నాయకులు పోక బాలాజీ, జబ్బు మంగ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 670 మంది అర్చకులకు ఉగాది కానుక

- ప్రతియేటా సొంతనిధులతో పట్టువస్త్రాలు, పంచాంగాలు అందజేస్తున్న మంత్రి నారా లోకేష్



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): ఉగాది పండుగను పురస్కరించుకొని నియోజకవర్గంలో ఉన్న 670 మంది అర్చకులకు రాష్ట విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉగాది కానుకగా నూతన పట్టువస్త్రాలు, పంచాంగ పుస్తకాలను అందజేశారు. మంత్రి నారా లోకేష్ తరపున ముందుగా శ్రీలక్ష్మినరసింహస్వామివారి దేవస్థానం దిగువ, ఎగువసన్నిధులు, ఉపాలయమైన శ్రీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలోని అర్చకులకు మంత్రి నారా లోకేష్ పంపించిన ఉగాది కానుకలను టీడీపీ నేతలు బుధవారం అందజేశారు. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఆలయాల్లో అర్చకులకు ఉగాది కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రి నారా లోకేష్ కు దీవెనలు అందించారు. మంత్రి నారా లోకేష్ కు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతూ... ఆ భగవంతుడి ఆశీస్సులు లోకేష్ కు ఎల్లవేళలా అందాలని అర్చకులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ అధికారం వున్నా లేకున్నా పూజారులను గౌరవించాలన్న ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ అ-ర్చకులకు ప్రతి యేటా ఉగాది కానుక అందజేస్తున్నారని అన్నారు. మంగళగిరి పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలో వున్నటువంటి ఆలయాల్లోని పూజారులకు పట్టువస్త్రాలు, పంచాంగాలను మంత్రి నారా లోకేష్ సౌజన్యంతో అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి పడవల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా బుధవారం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వారోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు పాల్గొని పర్యటించారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతుల ఇళ్లకు వెళ్లి ఆయన స్వయంగా మాట్లాడారు. రైతులతో ముచ్చటిస్తూ కూటమి ప్రభుత్వం రైతాంగం కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ పథకాలు రైతులకు ఏ విధంగా అందుతున్నాయో రైతులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అన్నదాతల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, రైతులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సాయం అన్నదాత సుఖీభవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైసిపి పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం చేశారని, పశుసంవర్ధక రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రోగదిర్ధారణ లేకపోవడం వల్ల పశు సంపద దెబ్బతిన్నదని ఆరోపించారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో వైసీపీలో వణుకు మొదలైందని, నిరాధారమైన ఆరోపణలతో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు నాయుడు అన్ని విధాల సహకరిస్తున్నారని, వినుకొండ ప్రాంత రైతులు ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# నున్న గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం

- గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**నున్న, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



విజయవాడ రూరల్, నున్న లో సాగును లాభసాటిగా మార్చడమే కాకుండా, దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మంగళవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతన్నలతో నేరుగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంపై ఆయన ఆరా తీశారు. మెజారిటీ రైతులకు నగదు జమ అయిందని, సాంకేతిక కారణాల వల్ల ఒకటి రెండు చోట్ల నిధులు రాని పక్షంలో వెంటనే అగ్రికల్చర్ ఆఫీసర్లు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మొదటి రెండు విడతలు పడిన వారికి మూడో విడత కూడా కచ్చితంగా అందుతుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు గడప దగ్గరికే పాలనను తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఈ వారం రోజుల కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 2,000 తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 4,000 కలిపి మొత్తం నిధులను పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. గతంలో ప్రకాశం జిల్లా దర్శి, కడప జిల్లా కమలాపురం లో రెండు విడతల కార్యక్రమాలు పూర్తి చేసుకుని, మూడవ విడత నిధుల పంపిణీని గన్నవరం నియోజకవర్గ సరిహద్దు గ్రామమైన సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నున్న గ్రామ పెద్ద నాగేశ్వర రెడ్డి ఇంటికి వెళ్తే వ్యక్తిగత పనులు కోరకుండా గ్రామంలోని సాయిబాబా గుడి రోడ్డు వేయాలని కోరడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే 7-8 నెలల్లో నిధులు సమకూర్చుకుని ఈ రోడ్డును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మడిచర్లలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కాలనీ రోడ్డు పనుల కోసం రూ. 90 లక్షలు కేటాయించి పూర్తి చేశామని, రామవరప్పాడు, నారాయణ అప్పారావుపేట వంటి గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని కూడా చక్కనిద్దామని చెప్పారు. అలానే మానికొండ నుంచి తరిగొప్పల వరకు ఉన్న భారీ గోతులను పూడ్చేందుకు నిధులు కేటాయించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 80% మేర గుంతల పూడ్చివేత పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20% కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కొత్త రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, గన్నవరం మెయిన్ సెంటర్ మరియు దావాజీగూడెం రోడ్ల కోసం కృష్ణా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ. 4 కోట్లు మంజూరు చేయించామని వివరించారు. నున్న గ్రామంలోని రోడ్ల విస్తరణకు రూ. 4.50 కోట్లు కేటాయించాలని మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డిని కోరానని, ఆ నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రైతు సోదరుల కోసం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అనంతరం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ ఉన్న విద్యా వసతులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. విద్యార్థుల చదువుపై ఆసక్తిని పెంచేలా ఆయన పలు ప్రశ్నలు అడిగారు. మీకు ఇష్టమైన సబ్జెక్టు ఏది?, పాఠాలు ఎలా అర్థం అవుతున్నాయి?, భవిష్యత్తులో మీరు ఏ స్థాయికి ఎదగాలనుకుంటున్నారు? అని ఆరా తీశారు. పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఆహారం అందుతోందా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని రిజిస్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని ఇతర మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులతో చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కలతోటి శ్రీనివాసరెడ్డి, గంపా శ్రీనివాసరావు, మాదు శివరాం ప్రసాద్, బొకినాల తిరుపతిరావు, యార్కరెడ్డి కోటిరెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, బేతపూడి ముత్తయ్య, కందుల లీలాకృష్ణ, అంగజాల శివయ్య, యార్కరెడ్డి వెంకటరెడ్డి, గండికోట సీతయ్య, ఢిల్లీ కోటేశ్వరరావు, తగరం కిరణ్, మేడేపల్లి రమ, సొంగా సంతోష్, పరుచూరి నరేష్, పట్టపు చంటి, చల్లగాలి సునీల్, మాదు మహేష్, బెజవాడ రామకృష్ణ, పావులూరి హనుమంతరావు, భూక్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వైఎన్ఆర్ చారిటీస్ సేవా దృక్పథం

### నిరుపేదలకు చీరల పంపిణీ

**ఎనికపాడు, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గన్నవరం నియోజకవర్గం ఎనికెపాడు గ్రామంలో ఆదివారం నాడు వైఎన్ఆర్ చారిటీస్ ఆధ్వర్యంలో ఉదారత చాటుకున్నారు. ట్రస్ట్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ నేతృత్వంలో గ్రామంలోని నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు మరియు వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ట్రస్ట్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్ మాట్లాడుతూ, పండుగ వేళ పేదవారి ముఖాల్లో చిరునవ్వు చూడటం తనకు ఎంతో సంతోషాన్నిస్తుందని తెలిపారు. సమాజంలో నిజంగా సహాయం అవసరమైన వారు ఎక్కడున్నా, వారికి తన వంతుగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు చేసే సేవలోనే నిజమైన తృప్తి ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో వైఎన్ఆర్ చారిటీస్ చైర్మన్ యలమంచిలి జయప్రకాష్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. తమకు పండుగ కానుకను అందజేసిన జయప్రకాష్ కి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్ స్వర్ణోత్సవాలు ప్రారంభం

### వర్క్‌షాప్ టూర్ నిర్వహణ



**ఇబ్రహీంపట్నం, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

రాయనపాడు రైల్వే వ్యాగన్ వర్క్‌షాప్ స్థాపనకు 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్ మీడియా ప్రతినిధులకు వర్క్‌షాప్ టూర్ నిర్వహించి కార్యకలాపాలను వివరించారు. వర్క్‌షాప్ ప్రారంభమై ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఈ వేడుకల్లో ప్రతి కార్మికుడు పాల్గొంటున్నారని తెలిపారు. స్వర్ణోత్సవాల సందర్భంగా రైల్వే అధికారులు, సిబ్బంది కలిసి వ్యాగన్లు, బోగీలు, వీల్స్ తయారీ ప్రక్రియను, ఇంజనీరింగ్ విధులను ప్రదర్శించారు. టూర్‌లో భాగంగా వివిధ విభాగాలను సందర్శించిన చీఫ్ మేనేజర్, వ్యాగన్ల సర్వీసింగ్, రీహాబిలిటేషన్ ప్రక్రియలను మీడియాకు క్షేత్రస్థాయిలో వివరించారు. ఈ వర్క్‌షాప్ మొత్తం 310 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉందని, నెలకు 650 వ్యాగన్ల నిర్వహణ సామర్థ్యంతో దక్షిణ భారతదేశంలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. ఇక్కడ సుమారు 2,400 మంది సిబ్బంది పనిచేస్తుండగా, దేశంలోనే రెండవ అతిపెద్ద వ్యాగన్ వర్క్‌షాప్‌గా రాయనపాడు గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు వైభవంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, చీఫ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, వర్క్‌షాప్ సిబ్బంది పాల్గొని వర్క్‌షాప్ ప్రాధాన్యతను వివరించారు.

## పోలీసుల నిర్లక్ష్యంతో బీటెక్ విద్యార్థి మృతి.. రూ. కోటి ఎక్స్‌గ్రేషియా డిమాండ్

**గన్నవరం, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



కృష్ణా జిల్లా గన్నవరం మండలంలో ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం కారణంగా బీటెక్ విద్యార్థి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు .మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఆమె, కేసరపల్లికి చెందిన పలగాని ప్రణయ్ మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ప్రణయ్, తన తమ్ముడిని ట్యూషన్‌కు తీసుకెళ్తుండగా శ్రీనివాస్ హ్యాచరీస్ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలిపారు. పోలీసులు అకస్మాత్తుగా బైక్ హ్యాండిల్ పట్టుకోవడంతో వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగి, ప్రణయ్ అక్కడికక్కడే మృతి చెందాడని, అతని తమ్ముడికి తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నాడని వివరించారు. బాధిత కుటుంబానికి రూ. కోటి ఆర్థిక సాయం అందించడంతో పాటు, గాయపడిన తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వం భరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ, బాధితులపైనే నిందలు మోపడం సరికాదని ఎలిజబెత్ రాణి విమర్శించారు. కుటుంబం తీవ్ర దుఃఖంలో ఉన్న సమయంలో వారికి అండగా నిలవాల్సింది పోయి ఆరోపణలు చేయడం అనుచితమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా జిల్లా స్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తులు, నగదు పంపిణీ

**వి.కోట, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



పవిత్ర రంజాన్ మాసం మరియు ఉగాది పండుగల సందర్భంగా చిత్తూరు జిల్లా, వి.కోట పంచాయతీ పట్టణ పారిశుధ్య కార్మికులకు ఉపాధ్యక్షుడు డాక్టర్ తమీమ్ ఖాన్ దుస్తులు, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి ముఖ్యమైన సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పండుగల వేళ వారికి సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. పట్టణ ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరి జీవితాల్లో ప్రశాంతత, సంతోషం, ఆయురారోగ్యాలు నిండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా "రైతన్నా - మీ కోసం" వారోత్సవాలు నిర్వహణ





**యాదమరి, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు జిల్లా యాదమరి మండలం దాసరపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "రైతన్నా - మీ కోసం" వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూతలపట్టు ఎమ్మెల్యే డా. కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఐ. మురళి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఉమా, మండల రెవెన్యూ అధికారి పార్థసారథి, ఎంపీడీవో పెంచల కిషోర్, మండల వ్యవసాయ అధికారి దీప, గ్రామ వ్యవసాయ అధికారులు అనిత, తులసిరామ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా "రైతన్నా -- మీ కోసం" కార్యక్రమ లక్ష్యాలను రైతులకు వివరించారు. ముఖ్యమంత్రి సందేశ పత్రాలను అందజేసి సుస్థిర వ్యవసాయ పద్ధతులు, రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. దాసరపల్లి గ్రామానికి వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు మురార్జి యాదవ్, కార్యదర్శి వెంకటేశ్, జిల్లా కార్యదర్శి హేమగిరి, ధరణి ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

## కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల ఖో-ఖో పోటీలు ప్రారంభం

**విజయవాడ, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ కళాశాలల పురుషుల ఖో-ఖో పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో మొత్తం ఎనిమిది కళాశాలలు పాల్గొన్నాయి. పోటీలు నాకౌట్ కమ్ లీగ్ విధానంలో నిర్వహించబడ్డాయి. నాకౌట్ దశలో జరిగిన మొదటి మ్యాచ్‌లో విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, డాక్టర్ ఎల్.హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పై, రెండో మ్యాచ్‌లో పి.బి సిద్ధార్థ కళాశాల ఏషియన్ కాలేజ్ పై, మూడో మ్యాచ్‌లో ఆంధ్ర లయోలా కాలేజ్ ఎస్.ఆర్.ఆర్ కళాశాల పై, నాలుగో మ్యాచ్‌లో వికాస్ కాలేజ్ ఏ.ఎన్.ఆర్ కళాశాల పై విజయం సాధించి లీగ్ దశలోకి ప్రవేశించాయి. లీగ్ దశలో జరిగిన మొదటి మ్యాచ్‌లో పి.బి సిద్ధార్థ కళాశాల, ఆంధ్ర లయోలా కాలేజ్ తలపడగా పి.బి సిద్ధార్థ కళాశాల విజయం సాధించింది. రెండవ లీగ్ మ్యాచ్‌లో వికాస్ కాలేజ్, విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మధ్య జరిగిన పోటీలో విజయ కాలేజ్ విజయం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మేక రమేష్ గారు, డీన్ ప్రొఫెసర్ రాకేష్ సి. జంపాల గారు మరియు ఆంధ్రప్రదేశ్ ఖో-ఖో ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్. ప్రసాద్ గారు క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి ఆశీస్సులు అందజేశారు. ఈరోజు మిగిలిన లీగ్ మ్యాచ్‌లు నిర్వహించబడనున్నాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు.



## మిడ్ డే మీల్స్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళీమోహన్

**యాదమరి, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలంలోని కే గొల్లపల్లి పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం మిడ్ డే మీల్స్ పథకాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోనపల్లి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహారపు రుచులను పరిశీలించారు. అనంతరం మిడ్ డే మీల్స్ నాణ్యతపై ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బంగారుపాళ్యం ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు, యాదమరి మండలం టిడిపి అధ్యక్షుడు మురార్జీ యాదవ్, రఘు, చిట్టిబాబు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం మూడో వార్షికోత్సవాలు

**యాదమరి, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్)**



చిత్తూరు జిల్లా యాదమరి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో మూడో వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు వేడుకలను కినటంపల్లె రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సోమవారం యాదమరి మండలం పెరియంబాడీ గ్రామస్థుల ఆధ్వర్యంలో గణపతి పూజ, భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి రుద్రాభిషేకం, రుద్ర హోమాలు విశేషంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రత్యేక అలంకరణలతో పూజలు జరిగాయి. మధ్యాహ్నం మొలకమడుగు గ్రామస్థులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి 7.30 గంటలకు సింహవాహనంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లి, రాత్రి 10.30 గంటల వరకు వేడుకలు కొనసాగించారని తెలిపారు. ఇంకా జరగనున్న రెండు రోజుల కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆలయ కమిటీ సభ్యులు సి. రవి, కె. భక్తవత్సలం, మురగయ్య, నాగరాజు కోరారు.

## నందుపల్లి గ్రామంలో డ్వాక్రా భవనానికి భూమి పూజ చేసిన ఎంపీడీవో శైలజ రెడ్డి



(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 18 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. గ్రామంలో డ్వాక్రా మహిళ భవనం లేకపోవడంతో మహిళలందరూ చాలా ఇబ్బందులకు గురి కావడం జరిగిందని ఎన్నికలలో భాగంగా గెలిచిన వెంటనే ఈ యొక్క డ్వాక్రా మహిళా భవనాన్ని నిర్మిస్తానని గ్రామస్తులకు మాట ఇవ్వడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఎంజైరేగ్స్ ఫండ్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఎంపిడిఓ శైలజ రెడ్డి మరియు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ మహేశ్వరం ఏఈ రాంప్రసాద్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అనిల్ కుమార్ చేతుల మీదుగా బాణం ఏర్పాటుకు ముగ్గు పోయించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, కల్వకోల్ మహేందర్, దేశపాగ రమేష్, పంచాయతీ కార్యదర్శి జానయ్య గ్రామంలో పెద్దలు యొక్క కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ విలేకరులకు తెలియజేశారు

## ఎంపీ అర్వింద్ కృషితో బోధన్,నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు


**నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సైతం మరింత పెరగనున్న సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి నిరంతర కృషి ఫలితంగా నిజామాబాద్,బోధన్ కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సెక్షన్లు మంజూరు అయ్యాయి.కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవిఎస్) 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకోబడింది.ఈ నిర్ణయంతో బోధన్ కేంద్రీయ విద్యాలయంలో 2వ తరగతి నుండి 5వ తరగతి వరకు అదనపు సెక్షన్లు,నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో 3వ తరగతి నుండి 5వ తరగతులకు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయబడనున్నాయి.అంతేకాకుండా నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం(సైన్స్)కి సైతం అనుమతి లభించింది.దీంతో తరగతికి 40 మంది చొప్పున మొత్తం సుమారు 320 మంది విద్యార్థులకు సి.బి.ఎస్.ఇ విధానంలో నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది.అదేవిధంగా రెండు కేంద్రీయ విద్యాలయాల్లో అదనపు సిబ్బంది నియామకానికి మార్గం సుగమం కానుంది.ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న అడ్మిషన్ సమస్యలకు కూడా ఉపశమనం కలిగించనుంది.మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా మార్గం సుగమం అవుతుంది.ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ....అదనపు సెక్షన్ల మంజూరుకు కేంద్ర మంత్రి కి,ఉన్నతాధికారులకి గతంలోనే విన్నవించానని,ఈ సంవత్సరం నుండి అదనపు సెక్షన్లు మంజూరవడం ఆనందంగా ఉందన్నారు.ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం నా ప్రాధాన్యత అని అంటూ,కేంద్రీయ విద్యాలయాల్లో సౌకర్యాల విస్తరణ కోసం నా ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు.జిల్లా ప్రజలు,తల్లిదండ్రులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ అర్వింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ లోని వారధి సొసైటీలో నమోదు చేసుకోవాలి

**దళారులు చెప్పే మాటలు విని ప్రజలు మోసపోవద్దు**

**జిల్లా ఆస్పత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్**



పెద్దపల్లి, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల నియామకాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వారధి సొసైటీ ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి. ఉద్యోగం కావాలనుకునే ఆశావహులు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వారధి సొసైటీలో నమోదు చేసుకోవచ్చు. మధ్యవర్తులు, దళారులు చెప్పే మాటలకు మోసపోవద్దు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడిగితే నమ్మకండి. అదేవిధంగా మా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి సర్వదా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మేము , మా సిబ్బంది ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటాము అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై కిసాన్ మెళా




ఖమ్మం, వైరా, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన అధిక ప్రయోజనాలు ఉంటాయని, పంటల వైవిధ్యకరణ చేయాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు యాకాద్రి అన్నారు. వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై కిసాన్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల డీన్ హనుమంతు కుమార్ మాట్లాడుతూ, అధిక సాంద్రత పత్తి సాగులో చేపట్టవలసిన చీడపీడల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో మంచి లాభాలు గడించవచ్చని, ఆయిల్ ఫామ్ ఆవశ్యకతను తెలియపరిచారు. ప్రస్తుతం ఉద్యాన శాఖలో అమలుచేతున్న పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ప్రశాంత్ మాట్లాడుతూ, పత్తికి అనువైన వంగడాలు గురించి, సాగు వివరాలను తెలియపరిచారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి, జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, ఆర్.ఈ.సి. మెంబర్ యాదగిరి, వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ సుచరిత దేవి, శాస్త్రవేత్తలు చైతన్య, పావని, ఫణిశ్రీ, వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు రాంప్రసాద్, శిరీష, వైరా వ్యవసాయ సంచాలకులు కరుణశ్రీ, వ్యవసాయ అధికారి అనిల్, రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి సమగ్ర భూ రీసర్వే చేయించుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



సంగారెడ్డి, మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : భూములకు సంబంధించిన వివాదాలు తగ్గించి రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమంలో రైతులు తప్పనిసరిగా పాల్గొని తమ భూములను రీ సర్వే చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. భూములకు సంబంధించిన సమస్యలు, సరిహద్దు వివాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.మంగళవారం నాగలిగిద్ద మండలంలోని వల్లూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని భూముల రీసర్వేపై గ్రామ ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో ఎంపిక చేసిన 17 గ్రామాల్లో సమగ్ర భూ రీసర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ మరియు అటవీశాఖ అధికారుల సమన్వయంతో ఆధునిక రోవర్



సాంకేతికతను వినియోగించి వ్యవసాయ భూముల రీసర్వే నిర్వహించి, భూముల ఖచ్చితమైన హద్దులను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత భూములపై ఉన్న అనేక వివాదాలు తగ్గి రైతులకు న్యాయం జరుగుతుందని చెప్పారు.భూముల కొలతలు సరిగ్గా నమోదు చేయడం వల్ల భవిష్యత్తులో భూ రికార్డుల నిర్వహణ సులభతరం అవుతుందని, రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భూములను రీసర్వే చేయించుకుంటే భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అవినాష్ నాయక్, తహసిల్దార్, ఎంపీడీవో, సర్పంచ్, గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఘనంగా 'శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కారాల' వేడుక

(జర్నలిస్ట్ ఫైల్) ప్రతినిధి మహేశ్వరం మార్చి 18 : రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ వేదికగా 'శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార వేడుకలు' అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీ చండీ పరమేశ్వరి పీఠం దివ్య సౌజన్యంతో, జి.ఎమ్.కే (జీఎంకె ) ఫౌండేషన్ మరియు ఆదిలీల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

### ప్రముఖుల సమక్షంలో పురస్కార ప్రదానం:

శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి, ప్రముఖ సిద్ధాంతి డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ దివ్య ఆశీస్సులతో ప్రారంభమైన ఈ వేడుకలో పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణప్రసాద్, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, శాసన మండలి సభ్యురాలు ( ఎమ్మెల్సీ) పోతుల సునీత, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మరియు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి, జి.ఎమ్.కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు జి. మణికంట, మరియు ఆదిలీల ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.




### వివిధ రంగాల ప్రముఖులకు సన్మానం:

సమాజ సేవలో, ఆధ్యాత్మిక రంగంలో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులకు ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలు, సేవా రత్న, జ్యోతిష్య మరియు ధార్మిక పురస్కారాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించే ఉగాది పండుగను పురస్కరించుకుని, సేవా దృక్పథం కలిగిన వ్యక్తులను గౌరవించుకోవడం అభినందనీయమని కొనియాడారు. సమాజ హితం కోసం పాటుపడే సంస్థలకు పీఠాధిపతుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు మరియు పురస్కార గ్రహీతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

## హెల్త్ క్యాంప్ ప్రారంభించిన జిల్లా వైద్యా అధికారి

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె లలిత దేవి గారు**
**కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్**
**డిప్యూటీ సర్పంచ్ చందు**
**డాక్టర్ వి విజయలక్ష్మి**
**డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ**

షాద్నగర్ నియోజకవర్గం మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలో కొందుర్గు మండలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కొందరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అమృత జోసెఫ్ ఆధ్వర్యంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ క్యాంపును కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, డిప్యూటీ సర్పంచ్ చందు, మరియు రంగారెడ్డి జిల్లా వైద్య అధికారిని డాక్టర్ కే. లలితా దేవి గారు, డాక్టర్ వి.విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ , షాద్నగర్ మార్కెట్ చైర్మన్ కృష్ణారెడ్డి గారు, మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి గారు , వార్డు మెంబర్లు వెంకటేష్, నవీన్, శ్రీకాంత్, శ్రీను, ప్రవీణ్ ,లింగం, వాసూరి ,ముత్యాలు ,ఏ.పిఎం హరిలాల్, సెక్రటరీ సురేఖ, హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు మరియు పిహెచ్సి కొందుర్గు వైద్య సిబ్బంది కలిసి మెగా హెల్త్ క్యాంప్ ను ప్రారంభించారు. ఈ క్యాంపులో జిల్లా వైద్య అధికారి కే లలితా దేవి గారు మాట్లాడుతూ మన గ్రామంనకు ఆరు మంది స్పెషలిస్ట్ వైద్య అధికారులు వచ్చారు అని, అందులో ఒకరు స్త్రీ వైద్యానిపులు, దంత వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, ఆర్తో, ఆప్తమాలజిస్ట్ మరియు చిన్నపిల్లల వైద్యులు వచ్చారు అని, వీరి యొక్క సేవలు మన కొందుర్గ మండలం ప్రజలందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని చెప్పారు. అలాగే ఈ క్యాంపులో అన్ని రకాల పరీక్షలు ఫ్రీగా నిర్వహిస్తారు అని , అలాగే స్త్రీలకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పాప్స్ స్మియర్ పరీక్ష కూడా నిర్వహిస్తారని జిల్లా వైద్య అధికారి తెలియజేశారు. అలాగే ప్రజలందరికీ కావలసిన మందులన్నీ ఇక్కడ ఫ్రీగా అందజేస్తారని, మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపు సేవలు అందరూ



ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే మార్చి 8వ తారీఖున మహిళా ఆరోగ్య దినోత్సవం రోజున క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తగా మన తెలంగాణ ప్రభుత్వము హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరం నుండి 15 సంవత్సరం లోపు అమ్మాయిలకు ఫ్రీగా ఇస్తున్నారని తెలియజేశారు. ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రైవేట్ లో ఇప్పించుకున్నట్లయితే 4 వేల నుండి 5 వేల రూపాయలు ఖర్చు అవుతుందని , అలాంటి మందును మన తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ గా ఇస్తున్నందువలన, షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందరూ తీసుకోవాలని తెలియజేశారు. తదుపరి సర్పంచ్ ప్రభాకర్ మాట్లాడుతూ మన గ్రామంలో స్పెషలిస్ట్ వైద్యులచే ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజలందరూ కూడా వారి సేవలను వినియోగించుకోవాలని, అలాగే రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా స్త్రీలందరూ వారి యొక్క ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ ఈ మెగా హెల్త్ క్యాంపులో అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి వచ్చిన స్పెషలిస్టు వైద్యులచే పరీక్షలు నిర్వహించి వారందరికీ ఫ్రీ మందులు అందజేస్తారని, ఇలాంటి కార్యక్రమమును కొందరు గ్రామ ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈరోజు కొందుర్గ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెగా హెల్త్ క్యాంపులో మొత్తం టోటల్ ఓపి 432 మందినీ పరిశీలించారని, అందులో 80 మంది గైనిక్ ప్రాబ్లమ్ ఉన్న స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు అని, 71 మంది ఆర్థో పేషంట్లను పరిశీలించారని, 89 మంది కన్ను సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని, 19 మంది చిన్నపిల్లలను పరిశీలించారు అని, 44 దంత సమస్యలు ఉన్నవారిని పరిశీలించాలని, జనరల్ మెడిసిన్ వైద్యాధికారి 129 మందిని పరిశీలించారు అని, అలాగే 62 మందికి ల్యాబ్ పరీక్షలు టెస్టులు చేశారు అని, 12 మంది స్త్రీలకు క్యాన్సర్ కు సంబంధించిన పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు అని డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, డాక్టర్ అమృత జోసఫ్, ఏ.పీ.ఎం.ఓ వెంకటేశ్వర్లు, ఎం పి హెచ్ ఈ ఓ లు శ్రీనివా,స్ రామ్మోహన్ ,హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, అశ్వక్ ,ఎల్ డి కంప్యూటర్ శివ, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకట ముని, పరమేశ్వర్, ఎంఎల్ హెచ్పి వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్ పుష్ప , ఫార్మసిస్ట్ గోపాలకృష్ణ , స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, స్పెషలిస్ట్ వైద్య అధికారులు డాక్టర్ చరణ్ కుమార్ దంత వైద్యులు, డాక్టర్ నబి ఆర్థోపెటిక్, డాక్టర్ దివ్య రెడ్డి జనరల్ మెడిసిన్, డాక్టర్ అనూష గైనకాలజిస్ట్, డాక్టర్ దారా కిషన్ క్యూరాయిషి ఆప్తాలిమిక్, డాక్టర్ గాయత్రి పిల్లల వైద్యులు , అశ్విన్ జ్యోతి నర్సింగ్ ఆఫీసర్ మరియు ఆశలు, గ్రామ పెద్దలు మొదలగున వారు పాల్గొన్నారు..

## సంగారెడ్డి జిల్లా పోలీసు ముస్లిం సిబ్బందికి ఇఫ్తార్ విందు

**: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**




సంగారెడ్డి జిల్లా మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ... ముస్లింలా పవిత్ర మాసం రంజాన్ అని, రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, నిష్టగా ఉపవాస దీక్ష చేస్తారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో తొమ్మిదవ నెల అయిన పవిత్ర రంజాన్ మాసంలో రోజువారీ ఉపవాసాన్ని ముగించడానికి, సూర్యాస్తమయం తర్వాత మగ్రిబ్ ప్రార్థన అనంతరం తీసుకునే పండ్లు, ఫలహారం భోజనమే ఇఫ్తార్.. అని తెలిపారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈ రోజు తేది: 17.03.2026 నాడు జిల్లా పోలీసు మోటర్ వెహికల్ సెక్షన్ నందు జిల్లా పోలీసులకు 'దావత్-ఇ-ఇఫ్తార్'ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ విందులో జిల్లా పోలీసు అధికారులతో పాటు ముస్లిం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని, ఉపవాస దీక్ష ను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంబడి అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, డిఎస్పీ సత్యయ్య గౌడ్, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, క్రాంతి కుమార్, ఆర్ఐలు రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ నుండి నూతనంగా నియమితులైన జిల్లా నాయకులూ

**సన్మానించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య**



షాద్నగర్ నియోజకవర్గం మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఏటీ కాంప్లెక్స్ లో రంగారెడ్డి జిల్లా కమిటీలో పదవులను పొందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా కక్కునూరి వెంకటేష్ గుప్త, బిజెపి జిల్లా కార్యదర్శిగా ఇస్నాతి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జిగా నవీన్ ని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ గారు ఘనంగా సన్మానించడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, టంగుటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, మోహన్ సింగ్,చెట్ల వెంకటేష్, చేగు సుధాకర్ అప్ప,శ్యామ్ సుందర్ రెడ్డి , మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అరవింద్ చారి, పిట్టల సురేష్,క్యామ మహేష్,మిద్దె గణేష్, శ్రీనివాస్ చారి,బోయ కుర్మయ్య, కాసోజు శివ, సందీప్, నర్సిములు, విట్యాలా నర్సిములు, పాలాది శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం

**- అధికారులకు ఫిర్యాదు చేసిన కాలనీ వాసులు**




వరంగల్ ప్రతినిధి మార్చి 18 (జర్నలిస్ట్ ఫైల్) : గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ వివేకానంద కాలనీలోని రోడ్ నెంబర్ 4నుండి 5వ నంబర్ వెళ్లే దారిలో ఓవ్యక్తి రోడ్డును ఆక్రమించడమే కాకుండా మున్సిపల్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా ఇంటి నిర్మాణం చేపడుతుండగా మంగళవారం స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివేకానంద కాలనీలోని ఇంటి నెంబర్ 11-18-678/2 గల ఇంటిని ఆనుకుని ఉన్న 15ఫీట్ల రోడ్డును యాదగిరి సుజాత ఆమె కుమారులు అఖిల్, అభినవ్ లు 15 ఫీట్ల రోడ్డును మూసివేసి తమ దస్తావేజులలో 15ఫీట్ల రోడ్డు అని ఉన్నప్పటికీ స్థానిక నాయకుల అండతో రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే రోడ్డును సుజాత కుటుంబ సభ్యులు ఆక్రమించడంపై స్థానికులు ప్రశ్నించగా తమకు రాజకీయ నాయకుల అండ దండాలు ఉన్నాయని తమను ఎవరు ఏమి చేయలేరని దూషిస్తూ స్థానికులను సుజాత కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో తాము మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి సుజాత ఆమె కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని రోడ్డును పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేద ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణీ



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : రంజాన్ ఉపవాస పర్వదినం సందర్భంగా 21వ డివిజన్‌లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉస్మాన్ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు, మున్సిపల్ వర్కర్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే మదర్సా మజిద్ లకి ఇఫ్తార్ కొరకు ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ మక్బుల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా దుస్తులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాల కాలంలో మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ప్రతి పేద ముస్లిం కుటుంబానికి రంజాన్ తోఫా అందించడంతో పాటు "షాదీ ముబారక్" పథకం ద్వారా పేద కుటుంబాల బాలికల వివాహాలకు ఆర్థిక సహాయం అందించిందని పేర్కొన్నారు.మసీదుల నిర్మాణం, అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇమామ్‌లు, ముయజ్జిన్‌లకు గౌరవ వేతనాలు పెంచి ఇవ్వడం ద్వారా మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటు స్పష్టమైందని చెప్పారు. మైనారిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని వివరించారు.అలాగే ఉర్దూ భాష అభివృద్ధికి చర్యలు తీసుకోవడం, హజ్ యాత్రికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్వయం ఉపాధి కోసం రుణాలు, సబ్సిడీలు అందించడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టి మైనారిటీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడిందని తెలిపారు.అంతేకాకుండా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ తమ సొంత ఖర్చులతో ప్రతి మసీదు పరిధిలోని పేద ముస్లిం కుటుంబాలకు సేమియా కిట్లను పంపిణీ చేయడం ద్వారా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నగర ప్రచార కార్యదర్శి షకీనా, డా"ఖీజర్, యూత్ నాయకులు వెంకట్, మహిళా విభాగం లక్ష్మి, సల్మా, రహిమా, ఫాతిమా, రెహానా తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం... దివ్యాంగ శక్తి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. దివ్యాంగ శక్తి' పథకం అమలులో భాగంగా బుధవారం మంగళగిరి బస్ స్టేషన్ లో దివ్యాంగులతో ముఖాముఖి మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చిందన్నారు.

'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం లభిస్తుందన్నారు. దివ్యాంగులు సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేయవచ్చన్నారు. వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుందన్నారు. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 12.76 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. స్త్రీ శక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారని తెలిపారు.

ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చన్నారు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారని చెప్పారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రూ. 207 కోట్లు సబ్సిడీ అందిస్తుందన్నారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవసరం కోసం అద్దెబంధాలు



**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**కుటుంబ విలువలకు ప్రాధాన్యమిచ్చే మంచి సందేశాత్మక లఘు చిత్రాలను అందించే ప్రయత్నంలో భాగంగా అద్దె బంధాలు, లఘు చిత్రాన్ని నిర్మించామని సాయి లక్కరాజు అన్నారు.

స్థానిక మారీసుపేట లోని స్వరలయ కార్యాలయంలో బుధవారం సాయి లక్కరాజు కథ, మాటలు, దర్శకత్వం వహించిన ,అద్దె బంధాలు,లఘు చిత్రం పోస్టర్న్ ఆవిష్కరించారు. ఈలఘుచిత్రంలొ నటించిన హేమంత్, కుమారి గీతిక,సీనియర్ నటుడు నాగ మల్లేశ్వర్రావు, యువ దర్శకులు ధనుష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు. ఇదే సందర్భంలో, సాహితీ రంగం నుండి రాష్ట్ర ప్రభుత్వం అందిచే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సభ్యులు అభినందనలు తెలిపారు.

# విజ్ఞాన్స్ వర్సిటీకు రూ.38.88 లక్షల ప్రాజెక్ట్ మంజూరు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్):**చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అధ్యాపకులకు న్యూఢిల్లీలో గల భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ( సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ) నుంచి రూ. 38.88 లక్షల విలువ గల ప్రాజెక్టు మంజూరైనట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ బుధవారం తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఫోటోసింథటిక్ ప్లాస్మోనిక్ బయో సెమికండక్టర్ నానోహైబ్రిడ్స్ విత్ సింగల్-ఆటమ్ నానోజైమ్స్: యాన్ ఇన్నోవేటివ్ టెక్నాలజీ ఫర్ సెలెక్టివ్ సీవోటూ టు ఫ్యూయల్ కన్వర్షన్" అనే అంశంపై 2 సంవత్సరాల పాటు ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుందని వెల్లడించారు.

ఈ ప్రాజెక్ట్‌కు ప్రధాన పరిశోధకుడిగా బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ ఫిర్దోజ్ వ్యవహరిస్తుండగా, సహ-ప్రధాన పరిశోధకులుగా ప్రొఫెసర్ టీసీ వెంకటేశ్వరులు, ప్రొఫెసర్ డీ. జాన్ బాబు పాల్గొంటున్నారని తెలిపారు.

ఈ పరిశోధనలో ఫోటోసింథటిక్ ప్లాస్మోనిక్ బయో--సెమీకండక్టర్ నానోహైబ్రిడ్స్‌ను సింగిల్--ఆటమ్ నానోజైమ్స్‌తో సమన్వయం చేసి, కార్బన్ డయాక్సైడ్‌ను సమర్థవంతంగా మరియు ఎంపికాత్మకంగా స్వచ్ఛమైన ఇంధనంగా మార్చడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సాంకేతికత ద్వారా కార్బన్ క్యాప్చర్ అండ్ యుటిలైజేషన్ (సీసీయూ) రంగంలో కొత్త మార్గాలు తెరుచుకోవడంతో పాటు, వాతావరణ మార్పు నియంత్రణకు మరియు పర్యావరణ అనుకూల ఇంధన పరిష్కారాల అభివృద్ధికి గణనీయమైన మద్దతు లభిస్తుందని తెలిపారు. అలాగే, ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే భవిష్యత్తులో పారిశ్రామిక స్థాయిలో వినియోగించుకునే అవకాశాలు ఉన్నాయని, దేశంలో గ్రీన్ టెక్నాలజీల అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పొందిన అధ్యాపకులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు అభినందించారు.

# ఆత్మగౌరవం, స్వావలంబన దిశగా మరో అడుగు : ఎమ్మెల్యే గళ్లా మాధవి

- **గుంటూరు ఆర్టీసీ బస్ స్టేషన్ లో "దివ్యాంగ శక్తి" పథకానికి ఘన ప్రారంభించిన ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**గుంటూరు బస్ స్టాండ్ వద్ద దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే "దివ్యాంగ శక్తి" పథకానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దివ్యాంగులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ

దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో స్వాగతించదగ్గ విషయమని, టిడిపి ప్రభుత్వం ఎప్పటి నుంచో బడుగు బలహీన వర్గాల సంక్షేమం, సాధికారత కోసం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 12 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని, వారి ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛాయుత జీవనం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా "ఇంద్రధనస్సు" పేరిట ఏడు సంక్షేమ పథకాలను ప్రకటించారని తెలిపారు. ఆ హామీల్లో భాగంగానే కేవలం రెండు మూడు నెలల్లోనే "దివ్యాంగ శక్తి" ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడం, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇవ్వడం, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలతో దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ పథకం కోసం అదనంగా రూ. 207 కోట్ల నిధులు కేటాయించడం ద్వారా దివ్యాంగులు సమాజంలో ఎవరి మీదా ఆధారపడకుండా స్వతంత్రంగా ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇప్పటికే "స్త్రీ శక్తి" పథకం కింద మహిళలకు లభిస్తున్న ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని, ఇప్పుడు దివ్యాంగులకు విస్తరించడం ఎంతో కీలకమని చెప్పారు.

కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేలు బస్సులో ప్రయాణించి దివ్యాంగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమకు ప్రత్యేక సీట్లు కేటాయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూనే, బస్సుల్లో ఎక్కేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఫుట్ స్టెప్స్‌ను మరింత సౌకర్యవంతంగా మార్చాలని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే తగిన మార్పులు తీసుకురావాలని హామీ ఇచ్చారు.

ఏపీఎస్ ఆర్టీసీ పరిధిలో నడిచే సుమారు 40 సర్వీసుల్లో ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్య, ఉపాధి, దైనందిన జీవితంలో స్వేచ్ఛగా ముందుకు సాగాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# కూటమి పాలనలో ముస్లింల జీవితాల్లో వెలుగులు

- **రంజాన్ మాస స్ఫూర్తితో ముస్లింలకు మేలు చేసే కార్యక్రమాలు**
- **సంక్షేమంతోపాటు ఆర్థిక అభ్యున్నతికి ప్రాధాన్యం**
- **వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు**
- **అమరావతిలో హౌస్ నిర్మాణానికి శ్రీకారం**
- **ఇది కూటమి పాలన ఘనతకు నిదర్శనం**
- **వైసీపీలో ముస్లింలపై తీవ్ర నిర్లక్ష్యం**
- **మీడియా సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**కూటమి పాలనలో ముస్లిం మైనారిటీల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే,, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ముస్లింలను రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రంజాన్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. గత వైసీపీ పాలనలో మోజన్లు, ఇమామ్ లక గౌరవ వేతనం కూడా ఎగనామం పెట్టారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 45 కోట్లు ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాన్ని విడుదల చేశామని తెలిపారు. కడపలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో హజ్ హౌస్ నిర్మిస్తే దానిని వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ముస్లిం కుటుంబాల్లో ఎంత మంది చదువుకుంటే అంత మంది పిల్లలకు 15 వేల రూపాయలు అందించామని తెలిపారు. హజ్ యాత్రికులకు లక్ష రూపాయలు అందిస్తూ విజయవాడలోని విద్యాధరపురంలో హజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో విదేశీ విద్య పథకాన్ని నిర్వీర్యం చేస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో విద్యార్థుల విద్యకు పెద్దపీట వేసినట్లు పేర్కొన్నారు. గతాడాది బడ్జెట్లో ముస్లింలకు రూ. 5400 కోట్ల కేటాయిస్తే ప్రస్తుత ఏడాది రూ. 65 కోట్లు కేటాయించి ముస్లింల మైనారిటీల పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకున్నామని చెప్పారు. దూదేకులకు రూ. 100 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. హజ్ యాత్రికులకు విజయవాడ ఎయిర్ పోర్టు నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ముస్లిం సమాజానికి గౌరవంగా భావించే హజ్ హౌస్ నిర్మాణాన్ని అమరావతిలో ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో 4.38 లక్షల మంది మైనారిటీలకు రూ. 3511 కోట్లతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఉర్దూను తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తే ప్రస్తుత ప్రభుత్వం అకాడమీ ఏర్పాటుకు రూ. 7 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కోటి రూపాయలు కేటాయించామని చెప్పారు.

# దివ్యాంగుల గౌరవాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం

- **దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ఉగాది కానుకగా "దివ్యాంగ శక్తి" పథకాన్ని ప్రారంభించింది. వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ లో జరిగిన "దివ్యాంగ శక్తి" కార్యక్రమాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, ఇప్పటివరకు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు. ఉగాది కానుకగా ప్రారంభమైన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా సుమారు 12.76 లక్షల మంది దివ్యాంగులు మరియు వారి సహాయకులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించగలుగుతారని ఆంజనేయులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ప్రయాణానికి రూ. 207 కోట్ల సబ్సిడీ భారం ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3000 రూపాయలుగా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచడం, పూర్తిస్థాయి వైకల్యంతో బాధపడుతున్నవారికి నెలకు రూ. 15,000 పెన్షన్ అందించడం గొప్ప విషయం అన్నారు. వైద్య సేవలు, ఉద్యోగాలు, ఇతర అవసరాల కోసం సులభం గా, ఉచితంగా రాకపోకలు కల్పించడం వంటి చర్యలు దివ్యాంగుల స్వావలంబనకు పెద్ద మద్దతు అందిస్తాయని జీవి స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు దివ్యాంగుల కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో కీలకంగా ఉంటాయని ఆయన చెప్పారు.

అనంతరం జీవి ఆంజనేయులు దివ్యాంగులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, వారి సమస్యలు, అభిప్రాయాలు విన్నారు. విభిన్న ప్రతిభావంతులు తమ అభిప్రాయాలను జీవి తో పంచుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం వద్ద దివ్యాంగులు తమకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథంను ప్రారంభించిన ఎంపీపీ



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్)** :బ్రహ్మంగారిమఠం మండలంలోని గ్రామపంచాయతీలకు పంచాయతీలోని స్వీపర్లకు ఆటో రిక్షాను వాటితో పాటు చెత్తను సేకరించుటకు ప్లాస్టిక్ బకెట్లను బుధవారం ఎంపీపీ వీరనారాయణ రెడ్డి టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కానాల మల్లికార్జున్ రెడ్డి మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాస్ రెడ్డి శెట్టి చైర్మన్ సాంబశివరెడ్డి ఎంపీడీవో వై రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జెండా ఊపి చెత్త సేకరించి రిక్షాలను అందించారు అలాగే స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ఎంపీపీ వీరనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ స్వచ్ఛ రథము మండలంలోని గ్రామ గ్రామానికి తిరిగి పనికిరాని ఇనుము ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ తదితర వ్యర్థాలను సేకరించి రథంలో ఉన్న మనకు కావలసిన వస్తువులను తీసుకోవచ్చని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరసింహ గౌడ్ పెరుగు నాగేంద్ర పూజా శివయ్య గొడ్లవీడు సర్పంచ్ చెన్న కృష్ణారెడ్డి రామాంజనేయులు చంద్ర తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయిమంగా వెల్ ఫేర్ సొసైటీ ఉగాది పురస్కారాలు



- **పురస్కార గ్రహీత సమాచార పౌరసంబంధాల ఆర్జేడి**
- **టి. కస్తూరి, వివిధ రంగాల ప్రముఖులు**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**శ్రీ సాయిమంగా వెల్ ఫేర్ సొసైటీ ద్వారా సేవాకార్యక్రమాలకు తగు ప్రాధాన్యత నిచ్చే రమేష్ కుమార్ ఉగాది పురస్కారాల పేరిట వివిధ రంగాల ప్రతిభావంతులను సత్కరించే విధానం ముదావహమని, శశి వ్యాపార సంస్థల అధినేత వుప్పల వరదరాజులు పేర్కొన్నారు.స్థానిక గంగానమ్మ పేటలోని శశివేదికలొ మంగళవారం రాత్రి శ్రీ సాయి మంగా వెల్ ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలొ, శ్రీ పరాభవనామ సంవత్సరానికి, స్వాగతం పలుకుతు ఉగాది పురస్కారాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సేవాభిలాషి తన్నీరు శివశంకర్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన సభలో శశి సంస్థల నిర్వాహకులు వుప్పల వరదరాజులు ముఖ్య అతిధిగా, తెనాలి రైల్వే స్టేషన్,స్టేష మాస్టర్ టివి. రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు మొవ్వా సత్యనారాయణ, ఔషధ నియంత్రణ శాఖ అధికారి జె. వినోద్,ఆత్మీయ అతిధులుగా పాల్గొని, శ్రీ సాయి మంగా వెల్ ఫేర్ సొసైటీ సేవలను ప్రశంశించారు. అనంతరం సమాచార పౌర సంబందాలశాఖ రీజినల్ డైరెక్టర్ టి. కస్తూరి,ఆధ్యాత్మిక వేత్త నరేంద్ర రామానుజ దాసస్వామి, సీనియర్ పాత్రికేయులు అంబటి శ్యామ్ సాగర్,వైద్యరంగం నుండి డాక్టర్ పి. వెంకటేష్,విశ్రాంత ప్రధానోపాద్యాయులు, సామాజిక సేవకులు ఈమని లక్ష్మీ వెంకట అప్పారావులకు, అతిధుల చేతులమీదుగా ఉగాది పురస్కారంతొ సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకులు కంకిపాటి రమేష్ కుమార్ ఉగాది పురస్కార ఉత్సవానికి హాజరైన వారికి ధన్యవాదాలు తెలిపారు. తొలుత నోరి కోదండరామ్ సంకీర్తనా కార్యక్రమం అలరించగా, సంస్థ తరపున ప్రవచన ప్రావీణ్య బిరుదుతొ సత్కరించారు. వైకుంఠపురం వేద పండితులు, కె.రమేష్ కుమార్ వాసవి వెంకట నాగలక్ష్మి దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. కార్యక్రమానికి అసోసియేషన్ కార్యవర్గం సహకరించారు.

# డ్వాక్రా మహిళా ఉత్పత్తులకు ప్రాధాన్యత కల్పించడమే ప్రభుత్వలక్ష్యం



- **మున్సిపల్ కమీషనర్ జె. రామఅప్పల నాయుడు**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**డ్వాక్రా మహిళా సంఘాలు స్వయం ఉపాది ద్వారా, కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన దిశగా, మున్సిపల్ మార్కెట్ ఎదుట మెప్మా అర్బన్ మార్కెట్, ద్వారా మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల విక్రయాలు ఏర్పాటుచేశామని మున్సిపల్ కమీషనర్ జె. రామ అప్పలనాయుడు పేర్కొన్నారు.స్థానిక మున్సిపల్ మార్కెట్ ఎదుట బుధవారం ఏర్పాటు చేసిన మెప్మా బజార్ ను, ఆయన ప్రారంభించారు. స్టాల్స్ ను,సందర్శించి, డ్వాక్రా మహిళలు తయారు చేసి, విక్రయాలకు సిద్ధం చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈసందర్భంగా కమీషనర్ రామ అప్పల నాయుడు మీడియాతొ మాట్లాడుతు పురపాలక సంఘ పరదిలొ, మెప్మా ద్వారా, 8వేలమంది,స్వయం సహాయక గ్రూపుల మహిళలు, బ్యాంక్ రుణాలు పొంది, స్వయం ఉపాది కోసం వివిధ ఉత్పత్తులను, తయారు చేస్తున్నారని, మార్కెటింగ్ కోసం, నెలలో రెండు సార్లు, స్టాల్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. మున్సిపల్ మార్కెట్ ఎదుట రెండు రోజులు స్టాల్స్ ద్వారా విక్రయాలు జరుగుతాయని, పట్టణ ప్రజలు స్టాల్స్ ను సందర్శించి, అవసరమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి, మహిళా సాధికారతకు సహకరించాలని కోరారు. కమీషనర్ అప్పలనాయుడు వెంట, ఎటిపి వాణి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నేటి నుండి పెద్ద పీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్):** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యులు శ్రీ సిద్దయ్య స్వాములవారి కుమారుడు పెద్ద పీరయ్య స్వాములవారి ఆరాధన మహోత్సవాలు భక్తజన ద్రవ్య సహాయమున ప్రతిఏటా తెలుగు సంవత్సరాది (ఉగాది) పండగ రోజున జరుపబడును పరాభవనామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి గురువారము నుండి వీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడును ఉదయం 10 గంటలకు పూల పూజ మధ్యాహ్నం 12 గంటలకు సిద్దయ్య స్వామికి పెద్ద పేరయ్య స్వామి వారికి వస్త్రాలంకరణ రాత్రికి గ్రామోత్సవం నిర్వహించబడును కావున భక్తాదులందరూ ఈ ఉత్సవంలో పాల్గొని స్వామివారిని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు లగుదలని ఆలయ నిర్వహకులు తెలిపారు. స్వామి వారి దర్శనార్థం వచ్చు భక్తులకు పుట్టా సుధాకర్ యాదవ్ నిర్మించిన యాదవ అన్న సత్రంలో యాదవ అన్న సత్రం నందు అన్న ప్రసాద వితరణ కలదు మరియు రాత్రి 10 గంటలనుండి గోపాల్ బృందం వారిచే రేలారే రేలా కార్యక్రమం కలదు. అంతేకాకుండా చిన్నాయ పల్లె గ్రామస్తులు సహకారంతో సినీ ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడమైనది. అని ఆలయ నిర్వహకులు తెలిపారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలందుకున్న.. ఎనభై పదులునిండిన ఆదర్శరైతు రోశయ్య

- **యువరైతులకు స్ఫూర్తి**






**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):**భూమాతను నమ్ముకుని పాలేకర్ ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకుని తనకున్న కొద్దిపాటి సాగుభూమిలో, విభిన్న రకాల, ఫల, పుష్ప జాతుల మొక్కలతొ పాటు, నిత్యం అవసరమయ్యే కూరగాయలను, పసుపు, కంద, అల్లం వంటి వాణిజ్య పంటలతొ ,అద్భుతాలు సృష్టిస్తున్న ఎనభైఏళ్ళ ఆదర్శ రైతు రోశయ్య నేటిటి తరం యువ రైతులకు ఆదర్శమనే చెప్పాలి.కొల్లిపర మండలం అత్తోట గ్రామానికి చెందిన నామని రోశయ్య తనకున్న 75సెంట్ల, మాగాణి భూమిని, మెట్ట భూమిగా మార్చుకుని సుధీర్గ తన వ్యవసాయ ప్రయాణంలొ అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఇటీవలె రోశయ్య ప్రకృతి వ్యవసాయ విధానానికి, ఫిదా అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు తమ ప్రశంసలను లేఖ రూపంలొ తెలియజేశారు.

ఈక్రమంలొ మంగళవారం మీడియా మిత్రులు రోశయ్య వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వయస్సుకు వ-యోవృద్ధుడైన రోశయ్య కొబ్బరి చెట్లను అవలీలగా ఎక్కడం, వ్యవసాయ పనులను ఉల్లాసంగా నిర్వహించడం, చూనరులను ఆశ్చర్య చకితులను చేస్తుంది.ఉన్న కొద్దిపాటి భూమిలో, 55రకాల, ఫల, పుష్ప, జాతులను, ఔషధ మొక్కలను, వాణిజ్య పంటలను సాగు చేస్తున్న విధానం అద్భుతమనే చెప్పాలి.రోజువారి తన వ్యవసాయ ఫలసాయం, 900వరకు వస్తుందని రోశయ్య చెబుతున్నారు. కషాయాలతొ ప్రకృతి వ్యవసాయం, గో ఆధారిత ఎరువులతొ, ఆరోగ్యకరమైన ఆహారపు పంటలను సాగు చేస్తున్నారు.

ఈక్రమంలొ రోశయ్య తన వ్యవసాయ పద్దతులను మీడియాతో పంచుకున్నారు.జగన్ ప్రభుత్వంలొ తమ వంటి ప్రకృతి వ్యవసాయ దారులకు పూర్తిగా ఆదరణ కొరవడిందని, అయినా తమ విధానం మార్చుకోలేదన్నారు.

అదేవిధంగా జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే రైతులున్న ప్రాంతంగా కొల్లిపర మండలం అత్తోటకు ఉన్న గుర్తింపు మాటలకందనిది. అదే గ్రామానికి చెందిన మరో రైతు యెర్రు బాపారావు ఆధ్వర్యంలొ గతంలొ విదేశీయులకు సైతం ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ ఇచ్చిన విధానం బాపయ్య కు ఉంది. ఈసందర్భంగా బాపయ్య మీడియాతో మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయంలో, తమకు పెదనాన్న వంటి రోశయ్య ఆదర్శమన్నారు. ఆరోగ్య కరమైన ఆహారం కోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతులను, ఓ క్రమశిక్షణగా ఆచరిస్తు, రోశయ్య తమకు ఆదర్శమయ్యారని అన్నారు. తక్కువ భూమిలో ఎక్కువ ఫలసాయం విభిన్న పంటల ద్వారా, గోఆధారిత ఎరువుల ద్వారా పండిస్తున్న తీరును వివరించారు. ఎనభయ్యో పడిలో కూడా రోశయ్య అనుసరిస్తున్న వ్యవసాయ పద్దతులు చేనుకు చేవ, రైతుకు రొక్కం ఆనానుడికి అద్దం పడుతుందనే చెప్పాలి.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## బీజేపీ నేతలు... గ్రామ దేవతలకు సారె సమర్పణ చేయాలి



○ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయాల్లో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో పురోహితులను ఆహ్వానించి పూజా కార్యక్రమాలతో పాటు పంచాంగ శ్రవణాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఉగాది పర్వదినం సాంప్రదాయ పరంపరలను ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు జరగాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలోని ముఖ్య గ్రామ దేవతలను పార్టీ నాయకులు సందర్శించాలని, గ్రామ దేవతలకు సంప్రదాయబద్ధంగా 'సారె' సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని మాధవ్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ నాయకులు గ్రామ దేవతల దర్శనం నిర్వహించి, డప్పు వాయిద్యాలతో ఊరేగింపులు చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలతో మమేకం కావాలని తెలిపారు. కొత్త అమావాస్య, ఉగాది సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమాలు పార్టీ శ్రేణులు ప్రజలతో అనుబంధాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయని మాధవ్ పేర్కొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై ఏపీజేఏసీ అమరావతి ఆందోళన




**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్నికల ముందు కూటమి నాయకులు ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని, గత ప్రభుత్వ కాలం నుంచి ఉన్న బకాయిల చెల్లింపులపై కూడా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని పేర్కొంది.

ప్రస్తుతం డిఏలు సకాలంలో ప్రకటించకపోవడం, పిఆర్సీ కమిషన్ నియామకంలో ఆలస్యం కొనసాగుతుండడం వల్ల ఉద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతోందని తెలిపింది. ప్రభుత్వానికి అదనపు వ్యయం లేకుండానే పిఆర్సీ కమిషన్ నియమించవచ్చని, అయినప్పటికీ ఆలస్యం అవుతుండటం అర్థంకాని పరిస్థితి నెలకొన్నదని విమర్శించింది.

ఈ నేపథ్యంలో ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్‌ను బుధవారం సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఉద్యోగుల్లో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి, పని భారం గురించి సీఎస్ దృష్టికి తీసుకెళ్లిన ప్రతినిధులు, నాలుగు మందికి చేసే పనిని ఒక్క ఉద్యోగి చేయాల్సి వస్తోందని తెలిపారు. రిటైర్ అవుతున్న ఉద్యోగుల బకాయిలు, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు చెల్లించాల్సిన నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు అందకుండానే మరణిస్తున్న ఉద్యోగుల పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీల మేరకు వెంటనే 12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించి మధ్యంతర భృతి ప్రకటించాలని, బకాయిల చెల్లింపులపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు అదనపు పెన్షన్ క్వాంటమ్‌ను గతంలా 10% మరియు 15%గా అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. అనంతరం సీఎస్‌ను ఏపిపిపిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఏపీ గవర్నమెంట్ క్లాస్-4 ఎంప్లాయీస్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. నరసయ్య, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్, ఆర్టీసి ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందపాటి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేరళంలో ప్రజల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యం



○ బీజేపీ సీనియర్ నేత దిలీప్ కిలారు

**నేషనల్ డెస్క్ (జర్నలిస్ట్ ఫైల్):** కేరళం రాష్ట్రంలోని కొంగడ్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రభారిగా బీజేపీ తరపున ఎన్నికల బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కిలారు బుధవారం పాలక్కయం శక్తి కేంద్రంలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. దిలీప్ మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలు కేరళ ప్రజలకు పూర్తిస్థాయిలో అందకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం అవసరమని పేర్కొన్నారు.

ఎల్డీఎఫ్, యూడీఎఫ్ పార్టీలను ఓడించేందుకు సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చిన ఆయన, రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వచ్చే 48 గంటల్లో అన్ని బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు.

కేరళంలో బీజేపీని బలోపేతం చేసి ప్రజల ఆశయాలకు అనుగుణంగా అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని దిలీప్ కిలారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు... దివ్యమైన భరోసా



- ○ శ్రీకాకుళం మండలం రాగోలులో 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ○ రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత ప్రయాణం
- ○ ప్రయాణం అనంతరం దివ్యాంగులతో ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి
- ○ ఉగాది కానుకగా దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' పథకం

**శ్రీకాకుళం (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గంలోని రాగోలులో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లతో కలిసి 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా దివ్యాంగులతో కొంతసేపు మాట్లాడారు. అనంతరం స్వయంగా వారిని బస్సులో ఎక్కించి, రాగోలు నుంచి శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వారితో కలిసి ప్రయాణించారు. సుమారు 30 నిమిషాల పాటు వారితో ప్రయాణిస్తూ వారి ఆరోగ్య పరిస్థితి, చదువు, కుటుంబ నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో దివ్యాంగుల పెన్షన్‌ను పెంచినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 6 వేల వరకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. దివ్యాంగులు ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. జిల్లాలో సుమారు 43 వేల మంది దివ్యాంగులకు, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షల మందికి ఈ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకం మంచి స్పందన పొందిందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని ఇది కూటమి ప్రభుత్వ ఘనత అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వం వల్ల ఇవన్నీ సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో కూడా ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని చెప్పారు. రైతు సంక్షేమం కోసం ఇటీవల అన్నదాత సుఖీభవ నిధులను కూడా జమ చేసినట్లు మంత్రి వివరించారు.

**జిల్లాలో అన్ని బస్ స్టేషన్లలో ప్రత్యేక కౌంటర్లు:** దివ్యాంగుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని బస్ స్టేషన్లలో వారి కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ పాస్ జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ పాస్‌తో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం :** కూటమి ప్రభుత్వం నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని దివ్యాంగులు తెలిపారు. గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తోందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాభసాటి వ్యవసాయమే లక్ష్యం : మంత్రి సవిత

- ○ 'రైతన్న మీకోసం' రైతులకు ఎంతో లబ్ధి
- ○ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా సాగు
- ○ ఏయే పంటలు వేయాలో వివరించనున్న నిపుణులు
- ○ రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే...
- ○ సీమ ప్రాజెక్టులపై చర్చకు రండి...
- ○ జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్



**గోరంట్ల(జర్నలిస్ట్ ఫైల్):** రూ. 30 కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా తీర్చిదిద్దనున్నామని, దీంతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోనున్నాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చాలన్న లక్ష్యంతోనే రైతన్న మీ కోసం కార్య క్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. గోరంట్ల మండలం పాలసముద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి మంత్రి సవిత బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులతో మంత్రి సవిత రైతుల ఇళ్లకు వెళ్లి, ఏయే పంటలు వేస్తే డిమాండ్ ఉంటుందో వివరించారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల 13న మూడో అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేలు చొప్పున్న రూ. 2,676 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఏటా రూ. 20 వేల చొప్పున్న 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ. 8,985.41 కోట్లు జమ చేశామన్నారు. జిల్లాల్లో 2.65 లక్షల మంది రైతులకు రూ. 360 కోట్లు జమ చేశామన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో 45 వేల మందికి రూ. 58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని కొనియాడారు. వ్యవసాయం లాభసాటిగా ఉండాలన్న ఉద్దేశంతో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మార్కెట్ లో డిమాండ్ అనుగుణంగా రైతులు పంట సాగు చేసేలా చైతన్య పరచడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. వ్యవసాయాధికారులు, నిపుణులు ఏయే పంటలు సాగు చేయాలి... ఏ మోతాదులో ఎరువులు వినియోగించాలి...? అనే వివరాలను రైతులకు వారు వివరిస్తారని మంత్రి సవిత తెలిపారు.

**గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా రాయలసీమ :** రాయలసీమకు సాగు, తాగునీరు అందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా కుప్పానికి, మడకశిరకు సాగు, తాగునీటిని ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రూ. 30 వేల కోట్ల గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమలో పండ్ల తోటల సాగును పెంచి, ఉద్యానవన రైతులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యాలను కల్పించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. రానున్న మూడేళ్లలో రాయలసీమ రూపు రేఖలు మారిపోవడం ఖాయమని మంత్రి సవిత ధీమావ్యక్తం చేశారు.

**రాయలసీమ ప్రాజెక్టుల చర్చకు రెడీ... :** రాయలసీమను రతనాల సీమగా మార్చాలని అన్న ఎన్టీఆర్ సంకల్పించారని మంత్రి సవిత తెలిపారు. ఆయన స్ఫూర్తి తో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... సీమకు తాగు, సాగునీరందించడానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం రూ. 12,441 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ. 2,011 కోట్లుమ మాత్రమే ఖర్చుచేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో రూ. 6,800 కోట్లు వెచ్చించామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పన ఏ ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టిందో చర్చకు రావాలని జగన్ కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యేలు దేశాన్ని వదిలి వెళ్లాలి

○ ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్):** తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ముందు ఆలపించిన 'వందేమాతరం' గీతం సమయంలో ఎంఐఎం ఎమ్మెల్యేలు సభను వీడిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ తీవ్రంగా స్పందించారు. జాతీయ గేయాన్ని గౌరవించాల్సిన సమయంలో వాకౌట్ చేయడం దేశ గౌరవానికి భంగం కలిగించే చర్య అని ఆయన పేర్కొన్నారు.

"జాతీయ గీతాలు, జాతీయ చిహ్నాలు దేశానికి ప్రతీకలు. వాటిని గౌరవించడం ప్రతి పౌరుడి కర్తవ్యం. ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు ఇలాంటి సమయంలో సభను వీడడం బాధాకరం" అని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే వందేమాతరం గేయాన్ని గౌరవించకపోవడం దేశభక్తి భావాలను అవమానించడమేనని విమర్శించారు.

"స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో మనకు ఈ స్వేచ్ఛ లభించింది. అలాంటి త్యాగాల్ని గుర్తు చేసే వందేమాతరం గీతాన్ని గౌరవించకుండా సభ నుంచి బయటకు వెళ్లడం అనేది దేశభక్తి భావాలను అవమానించడమే" అని ఆయన అన్నారు. వందేమాతరం పాడుతున్నప్పుడు 'నేను గౌరవించను, సెల్యూట్ చేయను' అని చెప్పే వారికి భారతదేశంలో ఉండే అర్హత లేదు. అలాంటి వారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లాలి. నేడు భారతీయులంతా నిద్రలేచి జాతీయ భావాల కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. జాతీయ గీతం పాడుతున్నప్పుడు లేవకుండా ఉండే వారిని సహించలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ దేశంలో నివసిస్తూ, ఇక్కడి నీరు తాగుతూ, ఇక్కడి ఆహారం తీసుకుంటూ కూడా వందేమాతరాన్ని గౌరవించనివారు దేశాన్ని వదిలి వెళ్లాలి. ఇటువంటి వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో దేశ ఐక్యతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. కానీ ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉంటాయి. ఎంఐఎం పార్టీ అనుసరిస్తున్న ఈ విధానం సరైనది కాదు" అని విమర్శించారు.

జాతీయ చిహ్నాల పట్ల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని షేక్ బాజీ కోరారు.

# విత్తనం నుండి విక్రయం వరకు ప్రభుత్వానిదే బాధ్యత



**నిడదవోలు(జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకైన రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల లక్ష్యమని, విత్తనం నుండి విక్రయం వరకు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత ప్రభుత్వానిదేనని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కాపవరం గ్రామంలో మంత్రి దుర్గేష్ విస్తృతంగా పర్యటించారు. రైతుల ఇంటింటి సందర్శన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మార్చి 16,17,18 మరియు 23,24,25 తేదీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైతన్నా మీకోసం" కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి రైతులతో నేరుగా ముఖాముఖి మాట్లాడారు. రైతాంగం సమస్యలు, సాగు అవసరాలు, ఎరువుల లభ్యత తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' నిధులు అందిన తీరును, కలిగిన లబ్ధిని రైతుల ఫోన్లలోనే మెసేజ్ ద్వారా చూపిస్తూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో రైతులకు అభివాదం చేస్తూ ముందుకు వెళ్లిన మంత్రి దుర్గేష్‌కు స్థానిక రైతాంగం, ప్రజానీకం పూలు చల్లి స్వాగతం పలకడం విశేషం.

**అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం:** కాపవరం పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతుల విజ్ఞప్తి మేరకు సుమారు 600 ఎకరాల ఆయకట్టుకు వెళ్లేందుకు వీలుగా రూ. 35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న పుంత రోడ్డు పనులను మంత్రి దుర్గేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో 'పల్లె పండుగ' పథకం కింద నిర్మించిన గోకులం షెడ్డును ప్రారంభించారు. అనంతరం మార్టేరు-ప్రక్కిలంక ప్రధాన రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వంలో కొత్త రోడ్లు వేయకపోగా కనీసం ఉన్న రోడ్లకు తట్టెడు మట్టి వేసి మరమ్మత్తులు చేసిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వంలో యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని మంత్రి దుర్గేష్ వివరించారు.

**కాపవరం గ్రామానికి కూటమి ప్రభుత్వం కేటాయించిన నిధులు,చేసిన అభివృద్ధి కార్యక్రమాలు:** కాపవరం గ్రామ అభివృద్ధి కోసం మొత్తం రూ. 1,94,50,000 ఖర్చు చేశామని మంత్రి దుర్గేష్ గణాంకాలను వెల్లడించారు. ఇందులో పల్లె పండుగ 1 కింద ఒక పనికి రూ. 6 లక్షలు, పల్లె పండుగ 2 ద్వారా 4 పనులకు రూ. 66 లక్షలు కేటాయించి రోడ్లు వేశామన్నారు. పంచాయతీ నిధులు రూ. 21.55 లక్షలు, డిస్ట్రిక్ మినరల్ ఫండ్ నుండి రూ. 20 లక్షలు, ఎంపీపీ నిధులు రూ. 1.08 లక్షలు, గోకులం షెడ్డుకు రూ. 2 లక్షలు, నాబార్డ్ నిధులు రూ. 1.70 లక్షలు, కాపవరంలో జల్ జీవన్ మిషన్ పనులకు రూ. 75 లక్షలు కేటాయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో జల్ జీవన్ మిషన్ ద్వారా త్వరలోనే గోదావరి నుండి శుద్ధి చేసిన జలాలను కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే సంబంధిత కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పెరవలి వేదికగా ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు పాడైన బ్రిడ్జిని బాగు చేసేందుకు ఇప్పటికే అంచనాలు రూపొందించామని, త్వరలోనే నిధులు కేటాయించి పనులు చేపడతామని సానుకూలంగా స్పందించారు.

**వ్యవసాయ పంచసూత్రాలు - స్మార్ట్ ఫార్మింగ్:** ఈ సందర్భంగా కాపవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. గతంలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని, కానీ నేడు ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే, కొన్ని చోట్ల 3-4 గంటల్లోనే నగదు జమ అవుతోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో రూ. 1600 కోట్లకు పైగా ధాన్యం బకాయిలు పెడితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ బకాయిలు చెల్లించిందన్నారు. గత ప్రభుత్వం రైతును దగా చేస్తే తాము రైతాంగానికి న్యాయం చేస్తున్నామన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఐదు సూత్రాల ప్రణాళికను అనుసరిస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అందులో భాగంగా నీటి భద్రత (సాగునీటి సరఫరా), డిమాండ్ ఆధారిత పంటలు (లాభదాయక పంటల ఎంపిక),అగ్రిటెక్ (ఆధునిక సాంకేతికత వినియోగం), ఫుడ్ ప్రాసెసింగ్ (పంటకు అదనపు విలువ), ప్రభుత్వ పూర్తి మద్దతు (విత్తనం నుండి విక్రయం వరకు)ను వివరించారు. "కష్టపడి చేసే వ్యవసాయం కంటే స్మార్ట్ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలి. డ్రోన్ల వినియోగానికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోంది. రైతు బజార్ల ఏర్పాటు ద్వారా దళారుల ప్రమేయం లేకుండా పంట అమ్ముకునే సదుపాయం కల్పిస్తాం" అని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రైతు కుటుంబాల అభివృద్ధి కోసమే ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మార్కెట్ కమిటీకి స్వంత భవనం ఏర్పాటుకు, రైతు బజారు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో చర్చించామని త్వరలోనే ఆ కల సాకారమవుతుందని హామీ ఇచ్చారు. నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా 19,315 మంది రైతులకు రూ. 38.54 కోట్లు జమ చేశామని, ఒక్క కాపవరం గ్రామంలోనే మూడు సీజన్లలో రూ. 103 లక్షలు రైతుల ఖాతాల్లోకి చేరాయని ఆయన వివరించారు. ఈ గణాంకాలే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. రైతు పండించే చివరి గింజ వరకు కొనే బాధ్యత ప్రభుత్వానిదే అని రైతులకు భరోసా ఇచ్చారు. రైతు ఆదాయం పెంపు, పెట్టుబడి వ్యయాల తగ్గింపు, పంటలకు గిట్టుబాటు ధర, ప్రకృతి విపత్తుల్లో రక్షణ, మార్కెట్ స్థిరీకరణ, పొలంబడి ద్వారా శిక్షణ, సాంకేతిక మార్గదర్శకత వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తున్నట్టు మంత్రి వివరించారు. గత ప్రభుత్వం పాపాలు అధిగమించేందుకు తాము ప్రయత్నం చేస్తున్నామన్నారు. నూటికి నూరు శాతం రైతన్న ఇబ్బందులకు పరిష్కారం చూపిస్తామన్నారు. అందుబాటు లోన్లు, పంట బీమా, నీటి వనరుల మెరుగుదల, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, రైతు సేవా కేంద్రాల బలోపేతం వంటి చర్యలు.. రైతు కుటుంబాల అభివృద్ధి వైపు స్పష్టమైన అడుగులని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు స్వయం సమృద్ధి సాధించే పరిస్థితులను క్రమబద్ధంగా తీసుకువస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుకు సేవ చేయడానికే రాజకీయాల్లో ఉన్నామని చెబుతూ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పేద ప్రజల పక్షాన నిలబడటానికే ఉన్నారన్నారు.

చివరగా, "మంచి జరిగితే మంచి జరిగిందని చెప్పండి, సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి. ప్రజలకు సేవ చేయడానికే మేము రాజకీయాల్లో ఉన్నాం" అని చెబుతూ "జై రైతన్నా" నినాదంతో మంత్రి కందుల దుర్గేష్ తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, స్థానిక కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467